

కఠినంగా మారకపోతే

సమజం తొక్కేస్తుంది

- స్వామీ వివేకానంద

REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 | సంచిక : 101 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (03-07-2022) | పేజీలు : 11


## పెనుకొండలో 63 ఎకరాలు నిజంగా కియాకే కేటాయించారా?

- కియా సైంటిఫిక్ ప్రాసెసింగ్ యూనిట్ పేరిట ఇచ్చిన భూమిపై గోప్యత ఎందుకు?
- పారదర్శకత లేని పాలనవల్లే రాష్ట్రానికి పరిశ్రమలు రావడం లేదు.
- రాష్ట్రంలో ఈజీ ఆఫ్ డూయింగ్ ఎక్కడ ఉంది ?
- వైసీపీ అధికారంలోకి వచ్చాక యువతకు ఉన్న ఉపాధి కాస్తా దూరమైంది.
- జులై 15 మంచి మరోసారి జనసేన ఫర్ ఏపీ రోడ్స్ క్యాంపెయిన్
- సామాన్యుడి సమస్యలు చెప్పుకునేందుకే జనవాణి - జనసేన భరోసా.
- రాష్ట్ర ప్రజానీకానికి నిర్భయంగా సమస్యలు చెప్పుకొనే అవకాశం
- పవన్ కళ్యాణ్ స్వయంగా ప్రజా సమస్యలపై అర్జీలు స్వీకరిస్తారు
- విజయవాడలో జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్



**విజయవాడ, (జనస్వరం) :** రాష్ట్రంలో అద్భుత పాలన ఉంటే పరిశ్రమలు క్యూకట్టి ఉండేవని, వైసీపీ అధికారంలోకి వచ్చిన తరవాత యువతకు ఉన్న ఉపాధి వనరులు కూడా దూరమయ్యాయని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. వైసీపీ పాలనలో పారదర్శకత లేకపోవడం వల్లే రాష్ట్రంలో ఎవరూ పెట్టుబడులు పెట్టడం లేదన్నారు. ఇటీవలి కేబినెట్ సమావేశంలో కియా పేరిట ఏపీఐఐసీ నుంచి కేటాయించిన 63 ఎకరాల స్థలం ఎవరికిచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. కియా సైంటిఫిక్ ప్రానిన్ యూనిట్ కోసం ఇచ్చినట్లు రాసి ఆ తీర్మానాన్ని ఆమోదించిన

మిగతా 4 లో ...

### ఆడబిడ్డలను అవమానించడమే

# వైసీపీ ప్రభుత్వ నీతి

- మాన మర్యాదలకు భంగం కలిగి బాధలో ఉంటే తల్లి పెంపకంలో లోపం అంటారా?
- సైద్ధాంతిక బలం ఉన్న ఆడపడుచులను వెలికి తీయడానికే శిక్షణ తరగతులు
- మహిళలు చైతన్యవంతమైతేనే సమాజానికి మేలు
- అవినీతిమయమైన రాష్ట్రాన్ని ఐక్యంగా రక్షించుకుందాం
- దోపిడి చేసే పాలకులను జనసేన అడ్డుకుంటుంది.
- రాజ్యాంగంలోని కీలక అంశాలపై అందరినీ చైతన్యవంతులను చేస్తాం
- మంగళగిరి పార్టీ కార్యాలయంలో వీరమహిళల రాజకీయ శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్



**అమరావతి, (జనస్వరం) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర - అవినీతి రాజకీయ నాయకులకు క్రీడా స్థలంగా మారిపోయిందని, అభివృద్ధిని పూర్తిగా విస్మరించి పథకాల పేరిట అధికారిక దోపిడీకి పాల్పడుతున్నారని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీది ఆశ అయితే... జనసేనది ఆశయం అని, ఆశయం ఉన్న వాళ్లకు ఓర్పు, సహనం ఉంటుందన్నారు. ఆ సహనాన్ని పరీక్షిస్తే భూకంపం ఎలా ఉంటుందో చూపిస్తామని హెచ్చరించారు. శిక్షణ తరగతుల వల్ల సత్వరమే అద్భుత ఫలితాలు జరిగిపోతాయని చెప్పను కానీ... అద్భుతానికి మొదటి మెట్టుగా ఈ తరగతులు ఉపయోగపడతాయన్నారు. శనివారం మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన వీరమహిళల తొలి విడత రాజకీయ శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "సైద్ధాంతిక బలం ఉన్న ఆడపడుచులను వెతికి, వెలికి తీయాలనే బలమైన సంకల్పంతో రాజకీయ శిక్షణ తరగతులను ప్రారంభించాం. ఇల్లు బాగుపడాలంటే ఆ ఇంట్లో ఆడబిడ్డ చదువుకోవాలి. అలాగే సమాజం బాగుపడాలంటే కచ్చితంగా మహిళలంతా చైతన్యవంతులు కావాలి. అప్పుడే మార్పు సాధ్యం. దాని కోసమే ఈ తరగతులు మీతోనే మొదలుపెట్టాం. మగవాళ్లు ఎంత మంది ఉన్నా... స్త్రీ శక్తి వేరు. మహిళా లోకం తలచుకుంటే ఏదైనా సాధించగలరు. మీ ఇంట్లో వాళ్లను సమాజ సేవ చేసేలా మీరే ప్రోత్సహించండి.

**యుద్ధం ప్రారంభిస్తే గెలవాలనే పట్టుదల స్త్రీలో ఉంటుంది**

చిన్నప్పుడు నేను చదువుకున్న ఖడ్గ తిక్కన కథలో యుద్ధ భూమి నుంచి పారిపోయి వచ్చిన వ్యక్తికి ఇంట్లో తల్లి, భార్య స్నానానికి నీళ్లు పెట్టి పసుపు, గాజులు కూడా ఇస్తారు. ఇది అతన్ని అవమానించినట్లు కాదు. యుద్ధభూమి నుంచి పారిపోయి వచ్చిన సొంత వ్యక్తి అయినా స్త్రీ భరించలేదు. యుద్ధం ప్రారంభిస్తే గెలవాలనే పట్టుదల కలిగిన వారు మన మహిళలు. అలాగే, నేను లలితా త్రిపుర సుందరిని ఆరాధిస్తాను. భండాసురుడు అనే రాక్షసుడిని చంపడం ఇంద్రాది దేవతలకు సాధ్యం కానీ పరిస్థితుల్లో లలితా త్రిపుర సుందరి దేవిని వేడుకుంటారు. ఆమె ప్రతిసృష్టి చేసే అన్ని శక్తులను విలీనం చేసుకొని భండాసురుడిని అంతమొందిస్తుంది. అందుకే ఆదిపరాశక్తిని అంతా గొప్పగా పూజిస్తారు. నేను ప్రతి సమావేశంలో భారత్ మాతాకీ జై అని చేసే నినాదంలోనూ చుట్టూ ఉన్న తల్లులు, చెల్లెలు, ఆడపడుచులను గౌరవపూర్వకంగానే స్మరిస్తూ ఆ నినాదాన్నిస్తాను. మగవారిలో మాటలు తప్ప ఆచరణ గడప దాటదు. మగవారిని మీరే ముందుడి నడిపించాలి. స్టాట్యూ ఆఫ్ లిబర్టీ కూడా ఒక స్త్రీమూర్తి ధీరత్వమే, మీలో నుంచి అంతటి

మిగతా 4 లో ...

## ఆటో ప్రమాదం - బాధితులని పరామర్శ



**తాడిమర్రి, (జనస్వరం) :** ధర్మవరం నియోజకవర్గం తాడిమర్రి మండలం చిల్లకొండాయపల్లి గ్రామ సమీపంలో గుడ్డంపల్లి గ్రామానికి చెందిన రైతులు వ్యవసాయ పనుల నిమిత్తం ప్రయాణిస్తున్న ఆటోపై విద్యుత్ వైర్లు తగలడంతో ఆటో పూర్తిగా కాలిపోయింది. ఈ ప్రమాదంలో 6 మంది అక్కడికక్కడే చనిపోయారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, అనంతపురం జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్ ఘటన స్థలానికి విచ్చేసి ప్రమాదం ఎలా జరిగింది అనే విషయంపై పరిశీలిస్తూ మృతుల కుటుంబాన్ని పరామర్శించి భౌతిక కాయాలను పరిశీలించి తీవ్ర ఆవేదనకు గురై మీడియా ముఖంగా మాట్లాడుతూ ఇది కచ్చితంగా ప్రభుత్వ వైఫల్యమేనంటు

మిగతా 10 లో ...

## సీపీఎస్ రద్దు చేసి ప్రభుత్వ శాఖల్లో ఉన్న ప్రతి ఉద్యోగాన్ని భర్తీ చేస్తాం

- పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కాగానే అమలయ్యే ప్రణాళిక ఇది
- జనసేన పార్టీ షణ్ముఖ వ్యూహంలో ఓ భాగం
- ఏటా ఏపీపీఎస్సీ ద్వారా 25వేల ఉద్యోగాలు భర్తీ చేస్తాం
- పోలీస్ శాఖలో 6500 ఉద్యోగాలు భర్తీ చేస్తాం
- ప్రైవేట్ రంగానికి ప్రోత్సాహకాలు ఇచ్చి 5 లక్షల ఉద్యోగాల కల్పన చేస్తాం
- పవనన్న ప్రజాబాటలో జనసేన పార్టీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు సిటీ, (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 42వ రోజున మైపాడు రోడ్డు సత్యనారాయణపురం 1వ విధులో జరిగింది. ఈ ప్రాంతంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి కుటుంబాన్ని పలుకరించి సమస్యల అధ్యయనం చేసిన కేతంరెడ్డి ఆ సమస్యల పరిష్కారానికి తమవంతు పోరాటం చేస్తామని ప్రజలకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినో ద్ రెడ్డి

మిగతా 10 లో ...

## చట్టసభల్లో మహిళలతోనే సాధికారత సాధ్యమవుతుంది

**జనసేన పీఏసీ సభ్యులు కొణిదెల నాగబాబు**



**అమరావతి, (జనస్వరం) :** చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరిగినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు కొణిదెల నాగబాబు స్పష్టం చేశారు. మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం జనసేన క్రియాశీలక వీరమహిళల రాజకీయ అవగాహన, పునశ్చరణ తరగతులను ఆయన ప్రారంభిందారు. వీర మహిళలు జ్యోతి ప్రజ్వలన చేశారు. తొలి విడతగా కృష్ణా జిల్లా, గుంటూరు జిల్లాలో 5 నియోజక వర్గాలు, విజయవాడ నగర పరిధిలోని మహిళ క్రియాశీలక సభ్యులకు ఈ తరగతులు చేపట్టారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ "మహిళలకు రాజకీయ వ్యవహారాల్లో గౌరవప్రదమైన స్థానం అందించాలని ఆకాంక్షించే పవన్ కల్యాణ్ మహిళల కోసం ప్రత్యకంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. వీర మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఈ మధ్యకాలంలో అన్నీ రాజకీయ పార్టీలు మహిళా సాధికారత గురించి ఎక్కువగా మాట్లాడుతారు. కానీ దానిని ఆచరణలో చేసి చూపే వారు చాలా తక్కువ, సంప్రదాయ రాజకీయ పార్టీల్లో మహిళలను ప్రచారాల కోసం ఉపయోగించుకునే వారు ఎక్కువయ్యారు. జనసేనలో ప్రతి మహిళను

మిగతా 10 లో ...

ఎడిటోరియల్

# ఆర్టీఐ (సమాచార హక్కు చట్టం)




సాధారణంగా మనం ఏ ప్రభుత్వ కార్యాలయానికి వెళ్ళిన, మనకు కావల్సిన సమాచారం పొందుట అంతా సులభం కాదు. దాదాపు చాలాచోట్ల లంచం ఇచ్చుకోనిదే ఫైలు కదలని పరిస్థితి. అదే సామాన్యుడు ఏ కార్యాలయానికి వెళ్ళినా పనిచేయించుకోవటం, తనకు కావలసిన సమాచారాన్ని రాబట్టటం అయితే చాలా కష్టంతో కూడుకున్న పని. వీటన్నింటిని పరిగణలోనికి తీసుకొని, భారత ప్రభుత్వం 2005 లో సమాచారహక్కుచట్టాన్ని రూపోందించినది. ఇది ఒకవిధంగా చెప్పాలంటే, నిజంగా వినియోగదారుని చేతిలో రామబాణం లాంటిది. వినియోగదారులు అడిగిన సమాచారాన్ని ఇవ్వాల్సిందేనని నిర్దేశిస్తుంది. ఇది అవినీతిని అంతంచేసే ఒక ప్రక్రియకు నాంది. ప్రముఖ ఉద్యమకారిణి అరుణారాయ్ చెప్పినట్లు "ప్రభుత్వ యంత్రాగం స్వచ్ఛందంగా ప్రజలకు సమాచారం అందించాలన్నదే సహచట్టం ప్రధానోద్ధేశం".

అంతర్జాలంలో జీవోల ప్రతులను ఈ వెబ్ నుంచి పొందవచ్చు. www.goir.ap.gov.in రాష్ట్ర ప్రభుత్వం www.apic.gov.in అలాగే కేంద్ర ప్రభుత్వం అయితే www.cic.gov.in ఇది కేవలం కేంద్ర ప్రభ్యుత్వ కార్యాలయాలలో సమాచారం కోసమే. ఆఫీసులకు వెళ్ళలేనివాళ్ళు అంతర్జాలంలో సమాచారాన్ని వీటిద్వారా పొందవచ్చు. www.rtionline.gov.in దరఖాస్తుదారు ఏ కార్యాలయం నుంచైనా తనకవసరమైన సమాచారాన్ని 30 రోజులలోపు పొందవచ్చు. గడువులోగా సమాచారం రానియెడల ప్రజా సమాచార (పీఐఓ) అధికారికి రు.10 రుసుం చెల్లించి దరఖాస్తు చేసి 30 రోజులలోపు సమాచారం పొందవచ్చు. ఫీజు కార్యాలయంలో చెల్లించి రశీదు పొందవచ్చు. లేదా పోస్టల్ ఆర్డర్ పోస్టాఫీసులో కొని జతపర్చాలి. నాన్ జుడీష్యల్ స్టాంప్ దరకాస్తునకు అంటించాలి. నాన్ జుడీష్యల్ స్టాంప్ కేంద్రప్రభుత్వ కార్యాలయాలల్లో చెల్లదు. 30 రోజులలోపు సమాధానం రానియెడల రాష్ట్రసమాచార కమిషన్ కు దరఖాస్తు చేస్తూ తను ఇంతకుముందు సమర్పించిన దరఖాస్తు నకళ్ళను జతపరచవలెను. ప్రభుత్వం నుంచి లబ్ది పొందుతున్న జాతీయ పార్టీలు కూడా ప్రభుత్వ సంస్థల్లాంటివేనని, సమాచార హక్కుచట్టం వాటికి కూడా వర్తిస్తుందని జాతీయ సమాచార కమిషన్ తీర్పుయిచ్చింది. కానీ దేశంలోని పార్టీలు దీని అమలుకు వ్యతిరేకిస్తున్నాయి. ఇది అమలుపర్చిననాడు దేశంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవు. అవినీతిని సమ్మూళంగా నిర్మూలించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు.

**సమాచార హక్కు :**

ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల నుంచి సమాచారాన్ని అడిగి తీసుకునే అధికారమే సమాచార హక్కు (Right to Information). 12 అక్టోబర్ 2005 తేదీన ఈ సమాచార హక్కు చట్టం భారతదేశమంతటా అమలులోకి వచ్చింది. దీనిని ఉపయోగించుకొని, ప్రభుత్వ పనులపై సమాచారాన్ని పొందవచ్చు. ఇంతకుముందు పార్లమెంటు, లేక విధాన సభ లేక విధాన పరిషత్ సభ్యులకు గల ఈ సౌకర్యాన్ని, ఈచట్టం ద్వారా ప్రజలందరికి కలిగింది, ప్రభుత్వ అధికారులు అడగకపోయినా వారంతట వారే విధి విధానాలు, ఉద్యోగుల బాధ్యతలు మొదలైన 16 అంశాల గురించి సమాచారం ఇవ్వాలి. దీని ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సహాయ పౌర సమాచార అధికారి, పౌర సమాచార అధికారి, అప్పిలేట్ అధికారుల పేర్లు, వారి ఫోన్ నెంబర్లను, ప్రజలకు కనిపించే విధంగా బోర్డుమీద స్పష్టంగా రాసి ఉంచాలి.

**సమాచారం :**

రికార్డులు, పత్రాలు, మెమోలు, ఈ మెయిళ్లు, అభిప్రాయాలు, సలహాలు, పత్రికా ప్రకటనలు, సర్క్యులర్లు, ఉత్తర ప్రత్యుత్తరాలు, లాగ్ పుస్తకాలు, ఒప్పందాలు, నివేదికలు, నమూనాలు, తనిఖీ రికార్డులు మొదలైనవి. ఈ సమాచారం ఎలక్ట్రానిక్ రూపంలోనైనా వుండవచ్చు.

**ఉదాహరణకు :**

రేషన్ డీలరు కార్డులు, అమ్మకాల వివరాలు
ప్రాథమిక ఆరోగ్యకేంద్రము వార్షిక నిధులు, ఖర్చులు, లబ్దిదారుల వివరాలు
ముఖ్యమంత్రి సహాయనిధి లబ్దిదారులు, వారికి అందిన సహాయం
జిల్లా ప్రజా ప్రతినిధులు (ఎంపీ, ఎమ్మెల్యే) నియోజకవర్గ అభివృద్ధి నిధులు వినియోగపు వివరాలు
ఎన్నికల కమిషనర్ కార్యాలయం నుండి వివరాలు
ప్రభుత్వ ఉద్యోగుల ఆస్తుల వివరాలు.. మొదలగునవి

ఏ ప్రభుత్వ యంత్రాంగము వద్దనున్న సమాచారం ఐన సేకరించుకొనే హక్కును సమాచార హక్కు చట్టము 2005 కల్పించుచున్నది. అంటే, సదరు సమాచారమును కలిగిన పనులు, పత్రాలు, రికార్డులు తనిఖీ చేసేందుకు, వాటి యొక్క నోట్సు తీసుకొనేందుకు, ధృవీకృత ప్రతులు పొందేందుకు, ఏదైనా పదార్ధము యొక్క ధృవీకృత నమూనాలు పొందేందుకు, కంప్యూటర్ లేదా ఏదైనా పరికరంలో నిక్షిప్తం చేయబడిన సమాచారాన్ని డిస్కెట్లు, ఫ్లాపీలు, టేపులు, వీడియో కేసెట్లు లేదా ఏ ఇతర ఎలక్ట్రానిక్ రూపంలో గాని లేదా వాటి ప్రింట్లు గాని పొందేందుకు లేదా సమాచారాన్ని సేకరించుకొనే హక్కును సమాచార హక్కు చట్టం అందుబాటులోకి తెచ్చినది.

**అన్వయింపులు :**

ప్రభుత్వం, న్యాయ, శాసన వ్యవస్థల సంస్థలు, ప్రభుత్వం ఇచ్చే పాక్షిక నిధులతో నడిచే సంస్థలు పౌరులు కోరిన సమాచారాన్ని ఇవ్వాలి. అంటే జిల్లాపరిషత్ లు, పురపాలక సంఘాలు, గ్రామపంచాయితీలు, కలెక్టర్, డిప్యూటీ కలెక్టర్, ఇతర రెవిన్యూ అధికార కార్యాలయాలు, విద్యాశాఖ, పౌరసరఫరాల శాఖ, విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వ బ్యాంకులు, సంస్థలు మొదలైనవన్నింటికి ఈ చట్టం అన్వయిస్తుంది. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన భద్రతా లేక గూఢచార సంస్థలకి మినహాయింపు వుంది. అయితే, అవినీతి ఆరోపణలు మరియు మానవ హక్కుల అతిక్రమణలకు సంబంధించిన సమాచార విడుదల సందర్భములో ఈ మినహాయింపు వర్తించదు. ఈచట్టము క్రింద కొన్ని నియమాల క్రింద సమాచారాన్ని ఇచ్చేందుకు మినహాయింపు ఉన్నది. అయితే, వాటిలో బహుళ ప్రజా ప్రయోజనం దృష్ట్యా సమాచారం ఇచ్చేందుకు కూడా అవకాశం ఉన్నది.

**పద్ధతి :**

సమాచారం అవసరమైన వారు, సంబందిత కార్యాలయం ప్రజా సమాచార లేక సహాయ ప్రజా సమాచార అధికారులకు దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు తెల్ల కాగితంపై రాస్తే చాలు. వ్రాయటం తెలియకపోయినా సమాచారం సక్రమంగా కోరే అవగాహన లేకపోయినా సంబంధిత పౌర సమాచార అధికారి వారు తగిన సహాయం/ఏర్పాటు చేస్తారు. తెల్లకార్డున్న పేదలకు, గ్రామస్థాయి సంస్థల్లో అడిగే సమాచారానికీ దరఖాస్తు రుసుము లేదు. మండల స్థాయిలో రూ. అయిదు, జిల్లా స్థాయిలో రూ.పదికి మించి రుసుము వసూలు చేయరాదు. అడిగిన సమాచారం ఇవ్వడానికి అయ్యే ఖర్చు మాత్రం దరఖాస్తుదారు నుంచి వసూలు చేయవచ్చు. అడిగిన తరువాత నెల(గరిష్టం 30) రోజులు దాటితే, ఎంతటి సమాచారమైనా ఉచితంగా ఇవ్వాలి. దరఖాస్తు స్వీకరణ రసీదు తీసుకోవాలి. ఆ తేదినుండి 30 రోజుల లోగా సమాచారాన్ని ఇవ్వాలి. ఇవ్వలేకపోతే లేక తిరస్కరించినట్లయితే దానికి కారణాలను తెలపాలి. ఏ సమాచారం ఇవ్వకుండా దరఖాస్తుకు ప్రతిస్పందించకుండా ఉంటే 30 రోజులు ముగిసిన తరువాత ఆ దరఖాస్తును తిరస్కరించినట్లుగా భావించబడును. అంతకుముందు, సమాచార ప్రతిని అందజేయటానికి అయ్యే ఖర్చు చెల్లింపమని దరఖాస్తుదారుని కోరవచ్చు. అటువంటప్పుడు, దరఖాస్తు దారుడు డబ్బు చెల్లించటానికి అవసరమైన, తీసుకొన్న సమయాన్ని గడువునుండి మినహాయిస్తారు. తిరస్కరించిన లేదా ప్రతిస్పందించని దరఖాస్తు విషయములో లేదా ఇచ్చిన సమాచారంలో లోపాలు, వాస్తవ విరుద్దాలు లేదా తప్పులు ఉన్నవని భావించేటట్లయితె దరఖాస్తుదారు సంబంధిత అప్పిల్లేట్ అధికారి వారికి అప్పటికి సమాచారం సక్రమంగా లేదా అసలు అందకపోతే సంబంధిత సమాచార కమీషన్ వారికి విహిత రీతిన అప్పీలు చేసుకొవచ్చు.

**ఈ దిగువ సందర్భాల్లో ఏ వ్యక్తి అయిననూ సంబంధిత కేంద్ర సమాచార కమిషన్/రాష్ట్ర సమాచార కమిషన్ వారికి నేరుగా పిర్యాదు చేయవచ్చు:**

ఏదేని ప్రభుత్వ యంత్రాంగములో సమాచారం కొరకు దరఖాస్తు సమర్పించేందుకు గాని అప్పీలు స్వీకరించేందుకు గాని సంబంధిత పౌర సమాచార అధికారి లేదా సహాయ పౌర సమాచార అధికారి లేదా అప్పిల్లేట్ అధికారి వారిని నియమించలేదను లేదా ఖాళీగా ఉందను కారణంపై స్వీకరించుటకు తిరస్కరించిన దరఖాస్తు విషయంలో సమాచారం ఇచ్చేందుకు చెల్లించకోరిన ఫీజు అసంబద్ధంగా ఉన్నదని భావించినట్లయితే సమాచారం కోరుచూ నేరుగా సంబంధిత కేంద్ర సమాచార కమిషన్/రాష్ట్ర సమాచార కమిషన్ వారికి దరఖాస్తు చేయరాదు.

సహ చట్టం వివరణలు సమాచారం ఇచ్చేందుకు చట్టంలో నిర్దేశించిన రుసుం మినహా ఇతరత్రా ఎలాంటి అదనపు ఫీజు దరఖాస్తుదారుల నుంచి వసూలు చేయకూడదని సమాచార ప్రధాన కమిషనర్ తేల్చి చెప్పారు. సాధారణంగా దరఖాస్తు రుసుం 10 రూపాయలు వసూలు చేయాలి. ఇది కాక ముద్రణ రూపంలో సమాచారాన్ని ఇస్తే ప్రతి పేజీకి 2 రూపాయలు చొప్పున ఫోటోస్టాట్ ఖర్చుల్ని కూడా వసూలు చేయవచ్చు. కొన్ని ప్రత్యేక కేసుల్లో మాత్రం దీనికి మినహాయింపు ఉంటుందని సమాచార కమిషనర్ పేర్కొన్నారు. ప్రత్యేకంగా పుస్తకాలు, మ్యాప్‌లు, ప్లాన్లు, డాక్యుమెంట్లు సమకూరిస్తే ఇందుకు సంబంధించిన రుసుంను దరఖాస్తుదారుడి నుంచి వసూలు చేయవచ్చు. అలాగే సమాచారాన్ని తపాలా ద్వారా పంపితే అందుకయ్యే ఖర్చుల్ని కూడా దరఖాస్తు దారుడే చెల్లించాల్సి ఉంటుంది.

ప్రభుత్వాధికారులు, ఉద్యోగుల ఆస్తి పాస్తుల వివరాలు సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు దారులకు తప్పనిసరిగా ఇవ్వాలి.

ఆలిండియా సర్వీసుల (విధుల నిర్వహణ) చట్టం – 1968 లోని 16వ నిబంధన ప్రకారం ఐఎఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు తమ స్థిరాస్తుల వివరాలను ప్రభుత్వానికి సమర్పించాలి. అధికారుల ఆస్తివివరాల గురించి సమాచార హక్కు చట్టం కింద సమాచారం ఇవ్వాల్సిందేనని కేంద్ర సమాచార కమిషన్, న్యూఢిల్లీ, ఆంధ్రప్రదేశ్ సమాచార కమిషన్ తీర్పులిచ్చింది.

**కొంతమంది వినియోగదారుల విజాయాలు :**

రైలులో భోజనం పెడతామని డబ్బులు వసూలుచేసి భోజనం అందించనందుకు రైల్వే నుంచి రు.500 నష్టపరిహారం, భోజనం డబ్బు వసూలుచేయటం అయినది. కొత్తబస్సులో షిర్డీ ప్రయాణం అనిచెప్పి డొక్కు బస్సు వేసి యాత్రికులను ఇబ్బందిపెట్టిన ప్రైవేట్ ట్రావెల్ ఏజంట్ మీద వినియోగదారుల కోర్టులో కేసువేసి తనతోపాటు పదిమందికి పరిహారం ఇప్పించారు. బిల్లు కట్టినా టెలిఫోను కనెక్షన్ తీసివేసినందుకు ఆ విభాగం మీద కేసువేసి నష్టపరిహారం పొందారు. అధిక బిల్లు వేసి ఒక వృద్ధురాలుని క్షోభ పెట్టినందుకు ఆమె తరపున కేసు వేసి రు.10,000 నష్టపరిహారం, ఆఫీసుకు 20 సార్లు తిప్పినందుకు రు.2000, కోర్టు ఖర్చులకు రు.1000 ఇప్పించారు. కనీసమొత్తం బ్యాంకు ఖాతాలో లేనందుకు ప్రతి నెలా పెనాల్టీ రుసుము తగ్గించినందుకు కర్ణాటక బ్యాంకు నుండి నష్టపరిహారం రు.1500 పొందారు. కనీస మొత్తం పెరిగినపుడు ఖాతాదారునకు తప్పక తెలపాలి తీర్పు వచ్చింది.

1994-99 పన్ను డివిజన్ విభగానికి సంబందించి గడ్డిఅన్నారంలో ఒకేసారి 400 శాతం పెంచినందుకు న్యాయపోరాటం జరిపి, పన్ను తగ్గించేవరకు ప్రభుత్యంతో పోరాడారు వెంకటేశ్వర్లు. దీనివలన 6500 భవన యజమానులకు సుమారు ఒక కోటి నలభై లక్షలు లబ్ధి చేకూరింది. హైదరాబాద్ మహా నగరంలో సినిమా టికెట్ తో పాటు, అంతర్జాల వసూల ఛార్జీలు అధికంగా చేస్తున్నారని సమాచార హక్కు చట్టం ఉపయోగించి, విజయ్ గోపాల్ అనే యువకుడు బుక్ మై షో (Book My Show) నుండి పెనాల్టీని పొందాడు. అలాగే హైదరాబాద్ నగరంలోని వస్త్ర దుకాణాలు, విద్యా సంస్థలు.. ఎక్కడబడితే అక్కడ అనవసర హోర్డింగ్ లు ఏర్పాటు చేయడంతో, ఈ చట్టం ద్వారా వాటిని అరికట్టారు.

ఈ చట్టాన్ని ప్రతి పౌరుడు సమగ్రంగా అవగాహన చేసుకొని, వారి పరిధిలో జరిగే అవకతవకలను నిరోదించడంతో పాటు, ప్రభుత్వ నియమాలను అతిక్రమించే వారిని/సంస్థలను అరికట్టవచ్చు. ఇది ప్రతి సామాన్యుడు దగ్గర ఉండే అస్త్రం లాంటిది.

#Written By
కొన్నిపాటి రవి
ట్విట్టర్ ఐడి : @KPR_india

# బడులను సర్వంగా సుందరంగా తీర్చిదిద్దావచ్చు

- మూడేళ్ళలో అమ్మఒడి పథకానికి సుమారు 20వేల కోట్ల రూపాయలు వెచ్చించారు అయినా విద్యా లక్ష్యాలు నెరవేరట్లేదు
- ఇంత డబ్బు పాఠశాలల అభివృద్ధిపై పెట్టుంటే మన రాష్ట్రంలోని బడులు అమెరికాకే పోటీ ఇచ్చేవి
- అమ్మఒడి పథకంలో ఇచ్చే డబ్బుల్లో కూడా అనేక లోపాలున్నాయి
- ప్రైవేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు 2వేలు ఎందుకు కోత వేశారు?
- ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్వహణ కోసం కోత వేస్తున్నాం అన్నారు
- ప్రైవేట్ పాఠశాలల్లో మరుగుదొడ్లను కూడా ప్రభుత్వమే నిర్వహిస్తోందా!
- దేశంలో ఎక్కడా లేని కారణాలు చూపి ఒకటిన్నర లక్షల మంది తల్లుల్ని పథకానికి దూరం చేసారు
- పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కాగానే ఫిన్ ల్యాండ్ తరహా విద్యావిధానం ఆంధ్రప్రదేశ్ లో తీసుకొస్తారు
- పవనన్న ప్రజాబాటలో జనసేన పార్టీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు సిటీ, (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 45వ రోజున ఓల్డ్ చెక్ పోస్ట్ రోడ్డు, బోడిగాడితోట ప్రాంతంలో జరిగింది. ఈ ప్రాంతంలో ప్రతి ఇంటికి వెళ్ళి ప్రతి కుటుంబాన్ని పలుకరించిన కేతంరెడ్డి వారి సమస్యలను క్షుణ్ణంగా విని పరిష్కారం కోసం తమ వంతు పోరాటం చేస్తామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో నిరుపేదలు ఎక్కువగా నివసిస్తున్నారని తెలిపారు. పలు కుటుంబాల్లో పేదలు తమ పిల్లలకు అత్యుత్తమ విద్య అందించాలనే లక్ష్యంతో కూలీనాలి చేసుకుని మరీ తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించి ఉన్నారని తెలిపారు. ఒక్కో ప్రైవేట్ పాఠశాలలో ఏడాదికి 20వేల రూపాయలకు పైగా ఫీజు ఉందని, సీఎం జగన్ అధికారం చేపట్టిన సమయంలో ఏడాదికి 15వేల రూపాయలు ఇస్తామని నమ్మించడంతో ఆ డబ్బులు ఫీజుకి ఉపయోగపడతాయని తాము భావించామని, తీరా ఏ ఏటికాయేడు ఆ మొత్తాన్ని తగ్గిస్తూ వస్తున్నారని పలువురు కేతంరెడ్డి ఎదుట వాపోయారు. తొలి ఏడాది ఇంట్లో ఒక్క బిడ్డకే ఇస్తామని చెప్పారని, రెండో ఏడాది వెయ్యి రూపాయలు కోత వేశారని, ఇప్పుడు మూడో ఏడాది 2వేలు కోత వేసి 13వేల రూపాయలే ఇచ్చారని పలువురు పిల్లల తల్లిదండ్రులు కేతంరెడ్డికి వివరించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఆ పాఠశాలల్లో మరుగు దొడ్ల నిర్వహణ అని కోత వేశారని, మరి ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న తమ పిల్లల అమ్మఒడి డబ్బుల్లో నుండి ఎందుకు కోత వేశారని పలువురు ప్రశ్నలు లేవనెత్తారు. ప్రైవేట్ పాఠశాలల్లో కూడా మరుగు దొడ్లను ప్రభుత్వ నిర్వహిస్తుందా అని వారు ఎద్దేవా చేసారు. పిల్లల తల్లిదండ్రుల మాటలన్నీ సావధానంగా విన్న కేతంరెడ్డి వినోద్ రెడ్డి వారితో మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని సాకులు చూపి ఈ ఏడాది ఒకటిన్నర లక్షల మంది తల్లులకు అమ్మ ఒడి పథకాన్ని దూరం చేసినా మూడేళ్ళ పాలనలో ఈ ప్రభుత్వం సుమారు 20వేల కోట్ల రూపాయలను అమ్మఒడి పథకంపై వెచ్చించిందని అన్నారు. ఇంత డబ్బు ఖర్చు పెడుతున్నా రాష్ట్రంలో ప్రభుత్వ విద్యావ్యవస్థ ఏమాత్రం మెరుగవట్లేదని, విద్యా లక్ష్యాలు నెరవేరట్లేదన్నారు. ఈ 20వేల కోట్ల డబ్బుని మన రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు, నాణ్యమైన బోధనపై ఖర్చు పెట్టుంటే మన బడులు ఈపాటికే అమెరికాలోని బడులకు పోటీగా తయారయ్యేవని, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల వైపు చూసే అవకాశమే ఉండదన్నారు. వైసీపీ ప్రభుత్వం తాత్కాలిక లబ్ధి కోసం ఓటు బ్యాంకు రాజకీయాలే చేస్తూ ఉండడంతో ప్రజల డబ్బంతా ఎలాంటి లక్ష్యాలు తీరకుండా వృథా అవుతోందన్నారు. ప్రభుత్వాలు భవిష్యత్ గురించి ఆలోచించాలి కాని ఇలా తాత్కాలిక ప్రయోజనాల కోసం ఆలోచించకూడదు అని అన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అతిత్వరలోనే శ్రీలంకలా మారే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేసారు. తాత్కాలిక ప్రయోజనాల కోసం కాకుండా రాష్ట్ర భవిష్యత్ కోసం ఆలోచించే వ్యక్తి పవన్ కళ్యాణ్ అని, పవనన్న ప్రభుత్వంలో ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తున్న ఫిన్ ల్యాండ్ తరహా విద్యావ్యవస్థని ఆంధ్రప్రదేశ్‌కి తీసుకు రావాలనే ప్రణాళికలు ఇప్పటి నుండే రూపొందిస్తున్నారని కేతంరెడ్డి తెలిపారు. పవన్ కళ్యాణ్ ని ప్రజలందరూ ఆశీర్వదించి ముఖ్యమంత్రిగా చేసుకుందామని, మన బిడ్డల బంగారు భవిష్యత్తు కోసం అడుగులు వేద్దామని కేతంరెడ్డి వినోద్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ అండగా ఉంటుంది : వాసగిరి మణికంఠ

**గుంతకల్ (జనస్వరం) :** ఇటీవల కాలంలో గుంతకల్ పట్టణ జనసైనికుడు కావాలి రవి కుమార్ అకాల మృతి చెందాడు. పిల్లల చదువుకు చేయూతగా 13వ వార్డు జనసేన పార్టీ ఇన్చార్జి బండి శేఖర్ సమక్షంలో పుస్తకాల సామాగ్రి మరియు 10 వేల రూపాయల నగదు ఆర్థిక సహాయం వాసగిరి మణికంఠ అందించారు. అలాగే భవిష్యత్తులో కూడా కావాలి రవి కుమార్ కుటుంబానికి జనసేన పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రవి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ కష్ట సమయాల్లో అండగా ఉన్నందుకు జనసేన నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ చిరంజీవి యువత పాండు కుమార్, జనసైనికులు సూర్య నారాయణ, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలను కో ఎడ్యుకేషన్ కళాశాలగానే కొనసాగించాలి

### మడకశిర జనసేన నాయకులు

**మడకశిర, (జనస్వరం) :** సత్యసాయి జిల్లా మడకశిర మండల కేంద్రంలో ఉన్నటువంటి 50 సంవత్సరాల చరిత్ర కలిగినటువంటి ఎంతోమంది విద్యార్థులను అధికారులుగా, ఉద్యోగులుగా, రాజకీయ నాయకులుగా తీర్చిదిద్దినటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలను కో ఎడ్యుకేషన్ కళాశాలగా కాకుండా చేయడం దౌర్భాగ్యమైనటువంటి పరిస్థితి కొత్తగా అమలు చేస్తున్నటువంటి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కలపకుండా మడకశిర ప్రాంతంలోనే అదనంగా ఏర్పాటు చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో డిమాండ్ చేయడం జరిగింది. ఇంతకుముందే అనేకసార్లు ప్రభుత్వ అధికారులకు వినతి పత్రాల రూపంలో అధికారులకు విన్నవించిన ప్రభుత్వ అధికారులు మాత్రం దీని మీద స్పందించినటువంటి పరిస్థితి లేదు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ కళాశాలలో మొత్తం దాదాపుగా 500 మంది విద్యార్థుల వరకు చదువుకుంటున్నారు. అకస్మాత్తుగా కో ఎడ్యుకేషన్ కళాశాలను తీసివేస్తూ జీవో నెంబర్ 85 ను విడుదల చేయడం దారుణమైనటువంటి పరిస్థితి ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి కొత్తగా అమలు చేస్తున్నటువంటి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను మడకశిర ప్రాంతంలోని అదనంగా ఏర్పాటు చేయాలని ఐక్య విద్యార్థి సంఘాలు, జనసేన



ఆధ్వర్యంలో ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నామని లేని పక్షంలో ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అన్ని పార్టీలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలియజేస్తు మడకశిర తాసిల్దార్ ఆనంద్ కుమార్ కి వినతి పత్రాన్ని అందించారు. ఈ సమస్యపై స్పందించినటువంటి మడకశిర తహసిల్దార్ ఈ సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు ఉమేష్ నాయక్, నవీన్, హేమంత్, హరి, నవీన్, ఏఐఎస్ఎఫ్ నాయకులు సాయినాథ్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు మురళి, వినయ్, రంగస్వామి, తెలుగు యువత బాలకృష్ణ, నవీన్, జనసేన ఐటీ విభాగం కోఆర్డినేటర్ ప్రసాద్, మండల అధ్యక్షుడు టీఏ శివాజీ, యశ్వంత్, కళ్యాణ్, పవన్ కళ్యాణ్, రంగనాథ్, పవన్ కుమార్, నాగభూషణ, డీహెచ్‌పీఎస్ నాయకులు హనుమంతు, ఎమ్మెస్ రఘు, ఎస్ఎఫ్ఐ వీరేష, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నారీస్వరం

## జనవాణి - జనసేన భరోసా

ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వ పాలకులు ప్రజాభీష్టాన్ని గౌరవిస్తూ ప్రభుత్వ పని తీరులో లోపాలను సవరించుకుంటూ, సమస్యల పరిష్కారానికి ప్రయత్నించాలి, సాధారణ ప్రజలతో మమేకమై ప్రజల మనసుల్లో స్థిరమైన స్థాయిని ఏర్పరచుకొని చిర స్థాయిగా నిలిచేలా ప్రజలను పాలించాలి. ఏ వ్యవస్థలో అయినా లోపాలు లేకుండా ఉండవు కానీ ఆ లోపాలను, సమస్యలను ఎప్పటికప్పుడు సరి చేసుకునేందుకు గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పని చేసిన ప్రతి ఒక్కరూ ఏదో ఒక కార్యక్రమం ద్వారా ప్రజలతో ముఖాముఖి ఏర్పాటు చేసి సమస్యలు ను నేరుగా ప్రజల నుండి తెలుసుకొనే వారు.

ప్రజల నుంచి నిత్యం వచ్చే ఫిర్యాదుల పరిష్కారం కోసం గతంలోని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని ప్రభుత్వాల హయాంలో పేర్లు ఏవైనా ప్రజా సమస్యల పరిష్కారానికి ఏదో ఒక వేదిక ఉండేది. అత్యధిక మెజారిటీతో ఏర్పడిన వైసీపీ ప్రభుత్వం కూడా కొంత కాలం ప్రజా దర్బార్, స్పందన పేరుతో ప్రతి రోజూ అరగంట పాటు ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులు తీసుకుని, వాటికి పరిష్కారం అందించాలన్నది ప్రభుత్వ ఉద్దేశ్యం గా ఉండేది, రాను రాను వచ్చిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పట్టించుకొనే నాధులు కరువైనారు ఏవేవో కారణాలతో స్పందన పట్ల స్పందన కరువయింది.

సంక్షేమ పథకాల అమలు పేరిట అధికార యంత్రాంగం అప్పులు తేవటంలో, తెచ్చిన అప్పులు ఖాతాల్లో వేస్తూ పంచటం లో నిమగ్నమై ఉన్న సమస్యలను,వినతులను గాలికి వదిలేసారు . ఓ పక్క ఖజానా ఖాళీ అయి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దివాలా తీసింది రాష్ట్రంలో ఉద్యోగులకు జీతాలు, పెన్షనర్లకు పించన్లు కానీ మొదటి తారీఖున అందించాలంటే అగమ్యగోచరం గా ఉంది.

రాని ఉచిత పథకాలు కోసం, చేయని అభివృద్ది కార్యకమాల కోసం వచ్చే ఫిర్యాదులు అంతంత మాత్రంగా ఉన్న ఆర్థిక వ్యవస్థ వల్ల జవాబు చెప్పలేని పరిస్థితి, జవాబు దొరకక, సమస్యను పట్టించుకోరని తెలుసుకున్న జనం స్పందన లేని స్పందన కార్యక్రమాన్ని విడిచి పెట్టేశారు పైగా ఏ ఫిర్యాదుల కైనా అధికారులు స్పందించక పోవటంతో ప్రజల్లో నిర్లిపత పెరిగి ఫిర్యాదుల చేయటమే తగ్గించారు. దాన్ని కూడా ప్రభుత్వ పని తీరు బాగుంది కాబట్టే వినతులు రావట్లేదు.

గతంలో స్పందనలో వచ్చే ఫిర్యాదుల పరిష్కారంపై ప్రభుత్వం అధికారులకు డెడ్ లైన్లు పెట్టేది. స్వయంగా సీఎం జగన్ సోమవారం వచ్చే పిర్యాదులపై మంగళవారం స్పందించేవారు. ఒకే అంశంపై ఎక్కువగా ఫిర్యాదులు వచ్చే తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేసేవారు. కానీ ఎప్పుడైతే ఫిర్యాదుల పరిష్కారం కావడం లేదో అప్పుడు క్షేత్రస్థాయిలో ఫిర్యాదుల సంఖ్య కూడా తగ్గిపోయింది. ప్రభుత్వంలో ప్రభుత్వంపై ఎలాంటి ఫిర్యాదులు లేవనే ధోరణిలో ఉండిపోతున్నారు.

సామాన్యులు సమస్యలపై ప్రశ్నించటం మర్చిపోయి నట్లే అయింది జనం సమస్యల కోసం బలమైన గళం గా జనవాణి జనసేన భరోసా కార్యక్రమం ద్వారా చేపట్ట నున్నారు, బలహీనమైన జనం గొంతుకు బలంగా, సమస్యల పరిష్కార మార్గంగా ఈ కార్యక్రమం 5 వారాల పాటు నిర్వహించనున్నారు. ప్రజా సమస్యల కోసం, ప్రజల కొరకు స్పందన కరువైన వినతుల వెల్లువ కు స్పందన తెచ్చేలా జనసేన పార్టీ చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమం. జనం నిరంతరం ఎన్నో సమస్యలు ఎదురు అవుతున్నా పరిష్కారం దొరకదు అనే స్థాయిలో ఉండి పోతున్నారు ఈ కార్యక్రమం ద్వారా అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రజానీకం నుండి వినతులు స్వీకరిస్తారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజా ప్రతినిధుల వైఫల్యం అడుగడునా జనానికి అండగా నిలుస్తూ ప్రభుత్వాన్ని సామాన్యుల తరుపున పార్టీ ప్రతినిధులు రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం నుండి పరిష్కారం అందించేందుకు కృషి చేస్తారు. జనం కొరకు గళం గా, బలహీనుల కొరకు బలంగా, పరిష్కారానికి మార్గం గా ఈ కార్యక్రమం నిర్వహణ అనితర సాధ్యం.

- టీం నారీస్వరం

# ఆడబిడ్డలను అవమానించడమే వైసీపీ ప్రభుత్వ నీతి

(మొదటిపేజీ తరువాయి)

బలమైన నాయకురాళ్లు రావాలి. అంత శక్తి మీకు ఉంది. భారతదేశంలో ఒక మంచి పనికి వెళ్లే చెల్లినో, ఇంట్లోని ఆడబిడ్డనో ఎదురురమ్మని కోరుతాం. ఆ పని విజయవంత మవుతుందని నమ్మకం. అందుకే రాజకీయ శిక్షణ తరగ తులు నైతం మీతోనే మొదలుపెట్టాం.

**క్రిమినల్స్ కు వంత పాడేందుకా మీ అధికారం?**

వైసీపీ ప్రభుత్వంలో హోం శాఖకు మంత్రిగా ఉన్న ఓ ఆడ పడుచు... రాష్ట్రంలో ఓ ఆడపిల్లకు అన్యాయం జరిగితే తల్లి పెంపకం సరిగ్గా లేదంటూ మాట్లాడటం అత్యంత హేయం. ఒక నేరం జరిగినప్పుడు. ఆడపిల్లకు అండగా నిలబడాల్సిన ప్రజాప్రతినిధులు క్రిమినల్స్ కు వంత పాడ టం, బాధితుల ఇంట్లో వారిపైన, తల్లి పెంపకం సరిగా లేదంటూ అవమానపరచడం ఈ ప్రభుత్వంలోని పెద్దల నీతి. మిమ్మలను ఇలాంటి అరాచకాలకు అండగా ఉండ టానికా గెలిపించింది...? భర్త ఎదురుగా అత్యాచారం చేస్తే – బాధ్యత కలిగిన మంత్రి బాధితురాలికి ధైర్యం చెప్పకపోగా నేరం చేసిన వాళ్ళను వెనకేసుకొచ్చేలా మాట్లా డారు. సుగాలి ప్రీతి అనే 14 ఏళ్ల బాలికను స్కూలులోనే మానభంగం చేసి హత్య చేశారు. దాన్ని కూడా తల్లి పెంప కం సరిగ్గా లేదని అంటారా? జనసేన పోరాటంతో ఈ కేసు సీబీఐకు అప్పగించారు. అయితే ఇప్పటి వరకు ఆ తల్లికి మాత్రం న్యాయం జరగలేదు.

**అవినీతిపరులే అవినీతి నిర్మూలనకు టోల్ ఫ్రీ నెంబర్లు పెడుతున్నారు.**

సుప్రం న్యాయమూర్తులైనా రాజ్యాంగానికి తలవంచా ల్సింది కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటి మాట్లాడారు. ఇసుక దోపిడీపై నోరెత్తరు. సీపీఎస్ రద్దు చేస్తామని చెప్పి మాట తప్పారు. మద్య నిషేధం అని చెప్పి న వ్యక్తే ఈ రోజు మద్యం అమ్ముతున్నారు. ఆ మద్యం ద్వారానే వైసీపీ నాయకులు నెలకు వ్యక్తిగతంగా దాదాపు రూ.250 కోట్లు సంపాదిస్తున్నారు. అడ్డగోలుగా లంచాలు తింటున్న వ్యక్తులే అవినీతి నిర్మూలనకు ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్లు పెట్టడం హాస్యాస్పదం. అటువంటి వారికి ఉద్యో గులను శిక్షించే అర్హత ఎక్కడ ఉంది? చట్ట సభల్లో వీరు చేసిన చట్టాలను, హామీలను వారే పాటించరు. ఒక సాధా రణ వ్యక్తికి చట్టాలు ఎలా అమలవుతాయో... చట్టాలు చేసి న వ్యక్తులకు కూడా అలానే అమలవ్వాలి. భారతదేశాన్ని నడిపించేది అత్యున్నత రాజ్యాంగమే. ఆ రాజ్యాంగం చెప్పి నట్లు ఎవరైనా నడుచుకోవాల్సిందే. సుప్రీం నాయ మూర్తులైనా రాజ్యాంగానికి తలవంచాల్సిందే. మహిళలకు సరళ మైన భాషలో రాజ్యాంగంలోని కీలక అంశాలపై పుస్తకాన్ని అందిస్తాం. మన ప్రాథమిక హక్కులు, బాధ్యతలు గురించి తెలుసుకుంటే పోరాట పటిమ పెరుగుతుంది. మనలో అవగాహన పెరిగితే పాలకులు తప్పులు చేయడానికి భయపడతారు.

**వీరుల స్ఫూర్తితో...**

రెండున్నరేళ్ల క్రితం ఇదే పార్టీ కార్యాలయంలో కూర్చున్న సమయంలో తన కూతురుకు జరిగిన అన్యాయం మరే ఆడబిడ్డకు జరగకూడదని పోరాటం చేసిన సుగాలి ప్రీతి తల్లి పార్వతి... ఖమ్మంలో రోడ్డుపై నడుస్తూ లక్షలాది మొక్కలు నాటిన వనజీవి రామయ్య లాంటి వ్యక్తులు నా హీరోలు. దేశం కోసం పోరాటం చేసిన సుభాష్ చంద్ర బోస్, ఆజాద్, భగత్ సింగ్ లాంటి వ్యక్తులు స్ఫూర్తి గొప్ప ది. వారిని అనుసరిద్దాం. బూతులు తిట్టే నాయకులు చాలా అల్పులు. వారి గురించి ఎక్కువగా ఆలోచించాల్సిన అవసరం లేదు. బలమైన సిద్ధాంతం, స్ఫూర్తి ఉండేవారే మనకు హీరోలు. ఓడిపోయిన బలంగా ఎందుకు ఉన్నామంటే ఆశయాలనే నమ్ముకొని పోరాడుతున్నాం.

**సగటు మనిషి కోసమే జనసేన పుట్టింది.**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసమస్యలను గాలికొదిలేసింది. వారిని ఎదురించిన వారిని బెదిరిస్తారు. సమస్యలు చెప్పు కొన్న వారిని చంపిస్తారు. నిర్భయంగా ముందుకు వచ్చి జనసేన నిర్వహించే జనవాణి కార్యక్రమంలో సమస్యలను మా దృష్టికి తీసుకురండి. కచ్చితంగా వాటిని అంతే బలం గా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం. సమస్యలు పరిష్కా రమయ్యే వరకు అనుశీలన చేస్తాం. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటలకు అర్జీలను తీసుకుంటాం. మిగిలిపోతే వచ్చే వారం కూడా సమస్య లపై అర్జీలను స్వీకరిస్తాం. సచివాలయ ఉద్యోగి అయిన ఆడపడుచు ఇంటిని తాడేపల్లిలో కూల్చి వేస్తే అడిగిన ఒందుకు ఏకంగా ఆమె కుటుంబాన్నే చిన్నాభిన్నం చేశారు. ధైర్యంగా ముందుకు వచ్చి ఆ ఆడపడుచు ఇప్పటికీ పోరా టం చేస్తోంది. ఇలాంటి వారికి కచ్చితంగా జనసేన అండ గా నిలబడుతుంది. పాలించే వారి తప్పులను ప్రశ్నించక పోతే మరిన్ని తప్పులకు ఆస్కారం ఏర్పడుతుంది. ఆ తప్పు లను నిరోధించేందుకు జనవాణి కార్యక్రమం ఒక వార ధిలా సహాయపడుతుంది.

**మార్పు క్రమక్రమంగా వస్తుంది**

భారతదేశంలో పెద్ద పార్టీలున్నాయి. భారీ విరాళాలతో నడిచే పార్టీలు ఉన్నాయి. ఈ సమయంలో ఓ మార్పు కోస ం కేజ్రీవాల్ నేతృత్వంలో ఆప్ వచ్చింది. ఓ కొత్త మార్పు దిశగా అడుగులుపడ్డాయి. ఒక కొత్త మార్పు క్రమక్రమం గా వస్తుంది. ఇప్పటికే జనసేన పార్టీ అడుగులు వేసింది. పార్టీ నిర్మాణం మీద మాట్లాడే వారికి నేను చెప్పేది ఒక్కటే. ఒక బలమైన భావజాలం కలిగిన వ్యక్తులను కలపాలంటే కాస్త సమయం పడుతుంది. కేవలం నేను మాత్రమే చట్ట సభలకు వెళ్లాలి అనుకుంటే ఎప్పుడో వెళ్లేవాడిని. ఒక బల మైన భావజాలం కలిగిన నేతలు అంతా చట్టసభలకు వెళ్తే నే ప్రజలకు మేలు జరుగుతుంది. దానికోసమే జనసేన పార్టీ ఒక వేదికలా పని చేస్తుంది. ఒక తండ్రి తన ముగ్గు రు కొడుకులకు కాస్త డబ్బులు ఇచ్చి, ఒక పెద్ద గది ఇచ్చి అక్కడ ఏం చేస్తారో చేయండి సాయంత్రం లోపు ఏం చేశా రో సమాచారం ఇవ్వండి అని చెప్పాడు. పెద్ద కొడుకు ఆ గది నిండా గడ్డి పెట్టి, దానికి కాస్త డబ్బులు అయినట్లు తండ్రికి చూపాడు. రెండు కొడుకు మిగిలిపోయిన వస్తు వులు పెట్టి, వృధా వస్తువులతో నింపి డబ్బులు ఇంకాస్త ఎక్కువైనట్లు చూపాడు. మూడో కొడుకు మాత్రం తండ్రి ఇచ్చిన డబ్బులు ఏ మాత్రం ఖర్చు పెట్టకుండా ఆ గదిలో ఒక దీపం వెలిగించాడు. అందరికీ వెలుగు నింపాడు. మదిలో నింపే జ్ఞాన దీపం కూడా అలాగే ఒంటుంది. నిత్యం మనం చదవడం ద్వారా, కొత్త విషయాలను తెలుసుకో వడం ద్వారా జ్ఞానం పొందడమే కాకుండా, నిత్య చైతన్య వంతులవుతాం. దీని ద్వారా మాత్రమ మార్పు సాధ్యం. కచ్చితంగా ఇది జనసేనతోనే అవుతుంది. నేను పార్టీ ప్రారంభించే సమయంలో ఇంతమంది నా వెనక లేరు. ఒక్కొక్కరుగా భావటాలం కలిగిన వ్యక్తులను కలుపుతు న్నాం. ఈ యజ్ఞంలో తప్పనిసరిగా విజయవంతమవుతాం. పేద ప్రజలకు ఉపయోగపడే సరికొత్త పాలనను తీసుకు వచ్చేందుకు ఈ మార్పు దారి తీస్తుంది.

**వకీల్ సాబ్ లో ఆ డైలాగ్ చెప్పేందుకు ఒప్పుకోలేదు**

వకీల్ సాబ్ సినిమాలో హిందీ మాతృకలో బాధితురాలి పవాన వాదించే లాయర్ ఆమెను "ఆర్ యు వర్జిన్" అని అడిగే సీన్ ఉంది. దానిని తెలుగు వెర్షన్ లోనూ అలాగే ఉంచుతామని చెబితే నేను కచ్చితంగా ఆ మాట అనలని, ఆ డైలాగ్ చెప్పనని గట్టిగా చెప్పాను. దీంతోనే దానిని పూర్తిగా మార్చి మళ్లీ ఆ సీన్ మొత్తాన్ని వేరుగా చేయాల్సి వచ్చింది. మహిళలను కించపరిచే మాట అనడానికి నా మనసు ఒప్పలేదు. కచ్చితంగా అలాంటి మాటలను కానీ, మహిళలను అగౌరవపరిచే విషయాలు జనసేన పార్టీకి విరుద్ధం. అదే డైలాగ్ నేరం చేసిన వాడినీ ఉద్దేశించి చెప్పాను. ఏం మగాళ్లకు ఓ మాట స్త్రీకి ఒక మాటా అంటే ఎలా?

**భావజాలం ఉన్న వ్యక్తులను కలిపి పెద్ద సర్కిల్ చేస్తాం**

సుమారు 12 సంవత్సరాల వ్యక్తిగత అధ్యయనం చేసి మాత్రమే పార్టీ విటిని రూపొందించాను. 80వ దశకంలో కొత్త మార్పుకు తెలుగుదేశం పార్టీ శ్రీకారం చుడితే, తర్వాత తెలంగాణలో తెలంగాణ రాష్ట్ర సమితి కూడా అదే బాటలో నిలిచింది. బలమైన సిద్ధాంతాలతో వచ్చిన పార్టీలు సైతం ఓ ప్రత్యేక పరిస్థితుల్లో కులం, మతం, ప్రాంతం ఆధారంగా ముందుకు వెళ్లొచ్చు. కానీ జనసేన ఎప్పటికీ అలా వెళ్లకూడదనే బలమైన భావజాలం ఉన్న వ్యక్తులను తయారు చేయడానికి పూనుకున్నాను. నా మతం గొప్పది కావచ్చు, కులం గొప్పది కావచ్చు. అయితే వాటిని గౌరవించుకోవడంతోపాటు ఇతర కులాలను, మతాలను గౌరవించుకోవాలి. కులాలను కలిపే ఆలోచన, మతాలను గౌరవించుకునే ఆశయాలు అందుకే పార్టీ సిద్ధాం తాలయ్యాయి. కొన్ని ప్రాంతాలు అభివృద్ధికి దూరంగా ఉన్నప్పుడు జాతీయ భావన మసకబారుతుంది. ప్రాంతీయ అసమానతలు వస్తే జాతీయ భావన దూరమవుతుంది. అందుకే ప్రాంతీయవాదాన్ని విస్మరించని జాతీయవాదం పార్టీ సిద్ధాంతం అయింది. భాషను గుర్తించకపోతే జాతీ య సమగ్రతకే దెబ్బ, అందుకే భాషలను గౌరవించుకునే సిద్ధాంతం కూడా మనది. తెలంగాణ విడిపోవడానికి ప్రత్యే కంగా వారి ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాలు కూడా కారణం. వాటిని గౌరవించడం కూడా జనసేన పార్టీ సిద్ధాంతం. నాగరికతే ఉన్నంతకాలం మనిషి అవినీతిని చేస్తాడు. దగ్గర దారికి అలవాటు పడిన వాడు కచ్చితంగా అవినీతికి దగ్గర అవుతాడు. అలాంటి వాటికీ జనసేన దూరం. పర్యావరణాన్ని దెబ్బతీస్తే నాగరికత దెబ్బ తింటు ంది. అయితే పర్యావరణాన్ని దెబ్బ తీయకుండా నాగరికత విస్తరించదు. అందుకే తక్కువ పర్యావరణ వినాశనంతోనే అభివృద్ధి సాధనే జనసేన లక్ష్యం అయింది, బహుళ అంత స్తుల భవనం కూడా చిన్న పునాది రాయితో మొదలవు తుంది. జనసేన పార్టీ కూడా అలాంటిదే. పార్టీ నమ్మిన సిద్ధాంతాలను బలంగా ముందుకు తీసుకువెళ్లే చిన్న చిన్న చుక్కలాంటి కార్యకర్తలను కలిపి... అతి పెద్ద ప్రజాస్వామ్య సర్కిల్ చేయడమే మా విధానం" అన్నారు.

# పెనుకొండలో 63 ఎకరాలు నిజంగా కియాకే కేటాయించారా?

(మొదటిపేజీ తరువాయి)

అంశాన్ని గోప్యంగా ఎందుకు ఉంచారన్నారు. ఈ సైంటిఫిక్ ప్రాసెస్ యూని ట్... కియా మోటార్స్ రెండూ ఒక్కటేనా అని నిలదీశారు. ఆటోమోటివ్ అయిన కియాకీ సైంటిఫిక్ ప్రాసెస్ యూనిట్ కీ ఉన్న సంబంధం ఏమిటో చెప్పాల న్నారు. ఆ యూనిట్ ఎక్కడి నుంచి వచ్చిందో అర్థం కావడం లేదని తెలిపారు. నాదెండ్ల మనోహర్ శుక్రవారం విజయవాడలో విలేకర్ల సమావేశం నిర్వహిం చారు. రాష్ట్ర ప్రజల సమస్యలు తెలుసుకుని వారికి భరోసా నింపేందుకు ఆదివారం జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జనవాణి – జనసేన భరోసా కార్యక్రమ వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లా డుతూ "ఈజ్ ఆఫ్ డూయింగ్ లో భారత దేశంలో ఉన్నత స్థాయికి చేరామని చేసిన ప్రకటనలు పేపర్లలో చూశాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ అవార్డు ఎలా వచ్చి ంది. ఈ ప్రభుత్వం వచ్చాక ఎవరికైనా కొత్తగా ఉపాధి కల్పించారా? మీ పాలన లో ఉన్న ఉపాధి అవకాశాలే పోయాయి. మీరు అద్భుతమైన పాలన అంది స్తుంటే పారిశ్రామికవేత్తలు క్యూ కట్టేవారు. లక్షలాది మందికి ఉపాధి దక్కేది. గత ప్రభుత్వం 2017–18 సంవత్సరంలో 300కు పైగా సంస్కరణలు తీసుకు రావడం ద్వారా దేశంలో మొదటి స్థాయికి రాష్ట్రం వెళ్లింది. ఈ ప్రభుత్వం వచ్చాక 187 సంస్కరణలు తెచ్చారు. ఈ ప్రభుత్వం వచ్చాక ఒక పారిశ్రామిక వేత్త ముందడుగు వేసే పరిస్థితి లేదు. మొన్నటి కేబినెట్ భేటీలో కియా మోటార్స్ పేరిట ఏపీ ఐఐసీ నుంచి 63 ఎకరాల స్థలం ఇచ్చారు. మీ పాలనలో పారదర్శ కత లేకపోవడం వల్ల ఇలాంటి కేటాయింపులను అనుమానించాల్సి వస్తోంది. రాష్ట్రంలో ఎవ్వరూ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం లేదు.

**రోడ్ల బాగు కోసం వచ్చిన ఎన్.డి.బి. నిధులు ఎటుపోయాయి?**

ముఖ్యమంత్రి జులై 15వ తేదీ లోపు రహదారులు పూర్తి చేయమని అధికా రులను ఆదేశించారు. ఆ రోడ్ల ఫోటోలు చూపించమని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి ఛాలెంజ్ని మేము స్వీకరిస్తున్నాం. కచ్చితంగా రోడ్ల దుస్థితిని చూపిస్తాం. జనసేన పార్టీ గతంలో రహదారుల మీద అద్భుతమైన క్యాం పెయినింగ్ నిర్వహించింది. అదే విధంగా మరోసారి – ముఖ్యమంత్రి చెప్పిన తేదీ నుంచి మరోసారి జనసేన ఫర్ ఏపీ రోడ్స్ క్యాంపెయినింగ్ చేపట్టబోతు న్నాం. సామాజిక మాధ్యమాల ద్వారా రోడ్ల పరిస్థితిని వివరిస్తాం. ముఖ్య మంత్రికి ట్యాగ్ చేస్తాం. రాష్ట్రంలో రోడ్లు బాగు కోసం వచ్చిన ఎన్.డి.బి. నిధు లను ఎటు మళ్లించారో సమాధానం చెప్పాలి.

**అమరావతి నిర్మాణం చేపట్టలేనప్పుడు ఆ భూములను అమ్ముకునే హక్కు శ్రీ జగన్ రెడ్డికి ఎక్కడిది?**

అమరావతి రైతులకు జగన్ రెడ్డి చేసిన మోసం రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ తెలుసు. కౌలు రైతు భరోసా యాత్ర చేపడితే కౌలు రైతులు ఎవ్వరూ ఆత్మహత్య చేసుకోలేదని ముఖ్యమంత్రి చెబుతున్నారు. జగన్ రెడ్డి సొంత అమ్మమ్మ ఊరిలో కౌలు రైతు ఆత్మహత్య చేసుకుంటే రూ. లక్ష ఆర్థిక సాయం చేశాం. తర్వాత ప్రభుత్వం కూడా రూ.లక్ష ఇచ్చింది. అలాంటిది కౌలు రైతులు ఆత్మహత్య చేసు కోలేదు అని ఎలా చెబుతారు. ఈ ముఖ్యమంత్రికి పాలనాదక్షత లేదు. ప్రభుత్వా నికి నిజాయితీ లేదు.

**ప్రభుత్వంలో చలనం రప్పించేందుకే...**

ప్రజల సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకుని వారికి భరోసా నింపేందుకే జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జనవాణి – జనసేన భరోసా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పవన్ కళ్యాణ్ దృష్టికి సమస్యలు తీసుకువెళ్తే పరిష్కారం లభిస్తుందన్న నమ్మకం ప్రజల్లో ఉంది. ప్రజల తరపున ఆయన గళం విప్పితే ప్రభుత్వంలో చలనం వస్తుందన్న ఆశతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాం. ముఖ్యమంత్రి ఎప్పుడూ ప్రజలను కలుసుకొని వారి సమస్యలు వినరు. గడప గడపకు అని వెళ్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు పోలీసు బందోబస్తుతో తిరుగు తూ ప్రజలు చెప్పే సమస్యలు వినరు... చెబితే బెదిరిస్తారు. రాష్ట్రంలో స్పందన కార్యక్రమం తూతూమంత్రంగా నడుస్తోంది. ప్రజలు సమస్యలు చెప్పుకొనేం దుకు సరైన వేదిక లేదు. అందుకే జనసేన పార్టీ జనవాణి కార్యక్రమం మొద లుపెట్టింది. పార్టీ దృష్టికి వచ్చి ప్రతి సమస్యను సంబంధిత శాఖకు, ఆ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్యపై బాధితుల పక్షాన జనసేన మాట్లాడుతుంది. ఈ ప్రక్రియను చేపట్టేందుకు విశ్రాంత ఐఏఎస్ అధికారి వరప్రసాద్ నేతృత్వంలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశాం. పవన్ కళ్యాణ్ ఈ నెల 3, 10 తేదీల్లో విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య భవన్ లో జనవాణి జనసేన భరోసా కార్యక్రమాన్ని చేపడతారు. ఈ కార్యక్రమం ద్వారా పవన్ కళ్యాణ్ ప్రజల నుంచి వివిధ సంఘాల నుంచి సమస్యల మీద అర్జీలు స్వీకరిస్తారు. రాష్ట్ర ప్రజానీకం నిర్భయంగా సమస్యలు తెలుపుకొనే అవకాశం జనసేన పార్టీ కల్పిస్తోంది. కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల నుంచి వచ్చే ప్రజలకు సమస్యలు చెప్పుకునే అవకాశం కల్పిస్తున్నాం.

**రాజధానిలో ఉంటూ అమరావతి ప్రజలకే సమయం ఇవ్వలేదు.**

రాష్ట్ర ప్రజానీకం కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం జనసేన పార్టీ అధ్య క్షులు పవన్ కళ్యాణ్ జనవాణి – జనసేన భరోసా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలో అడుగడుగునా సమస్యలు ఉన్నాయి. ప్రభుత్వం నుంచి సమస్యల పరిష్కారంపై స్పందన కరువయ్యింది. గతంలో ముఖ్యమంత్రులుగా పని చేసిన వారు కనీసం ఉదయం గంట పాటు ప్రజల్ని కలసి ప్రజా సమస్యలు వినేవారు. జగన్ రెడ్డి మాత్రం తాడేపల్లి ప్యాలెస్ కి పరిమితమవుతున్నారు. ఎవ ర్నీ కలసింది లేదు. కనీసం జిల్లాల పర్యటనలో సైతం ప్రజల గోడు పట్టడం లేదు. పవన్ కళ్యాణ్ అనేక ప్రాంతాలలో పర్యటించినప్పుడు వివిధ వర్గాల ప్రజ లు ఆయన్ని కలసి తమ సమస్యలు, విన్నవిందుకున్నారు. ఉద్యోగులు, మున్సి పల్ కార్మికులు, రైతులు, రైతు కూలీలు, భవన నిర్మాణ కార్మికులు ఇలా ఎంతో మంది తమ ఇబ్బందులు చెప్పుకున్నారు. ఏ ఒక్కరికీ జగన్ రెడ్డి ఏనాడు సమ యం కేటాయించలేదు. కనీసం తాను ఉంటున్న అమరావతి ప్రాంతంలో రైతు ల బాధలు కూడా ముఖ్యమంత్రికి పట్టలేదు. వారికి పట్నమని, పది నిమిషాలు సమయం కేటాయించింది లేదు. విజయవాడలో జనవాణి కార్యక్రమం కోసం మూడు పెద్ద ఆడిటోరియంలు చూశాం. వాటిని జనసేన పార్టీకి ఇవ్వడానికి వారు నిరాకరించారు. ప్రభుత్వం నుంచి, అధికార పార్టీ నుంచి ఒత్తిళ్లని వెనక్కి తగ్గారన్నారు. ఈ సమావేశంలో పార్టీ నేతలు పోతిన వెంకట మహేష్, బండ్రెడ్డి రామకృష్ణ, షేక్ రియాజ్, అమ్మిశెట్టి వాసు, సయ్యద్ జిలానీ, రావి సౌజన్య, పోతిరెడ్డి అనిత, బొలిశెట్టి వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**ఏర్పాట్లు పరిశీలన**

ఆదివారం పవన్ కళ్యాణ్ జనవాణి కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను నాదెండ్ల మనోహర్ పరిశీలించారు. కార్యక్రమ నిర్వహణ అంశంపై పార్టీ నేతలకు సూచనలు ఇచ్చారు. విజయవాడ నగర, కృష్ణా జిల్లా నాయకులతోపాటు పార్టీ ప్రోగ్రామ్స్ కమిటీ ఛైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్, విశ్రాంత ఐఏఎస్ అధికారి డి.వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పొందూరులో జనసేన ఆధ్వర్యంలో చేనేత సదస్సు

**పొందూరు (జనస్వరం) :** చేనేత కళాకారుల రాజకీయ చైతన్యం కొరకు మరియు చేనేత వర్గాల్లో జనసేన పార్టీ సిద్ధాంతాలను బలంగా తీసుకువెళ్లడానికి శ్రీకాకుళం జిల్లాలో జనసేన పార్టీ చేనేత వికాస విభాగం చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు పర్యటించారు. ఆమదాలవలస నియోజకవర్గం పొందూరు మండలంలో మొదటగా ఖాదీ భవనాన్ని సందర్శించి అక్కడ నుండి చేనేతల గృహాలకు స్వయంగా వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకుని తదనంతరం ఏర్పాటు చేసిన చేనేత సదస్సు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఖాదీ భవన్‌లోని అక్కడ అధికారులతో మాట్లాడి ఖద్దరు నేసే చేనేత కార్మికులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే సబ్సిడీ ఎంత శాతం ఇస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. చేనేతలు మాట్లాడుతూ పొందూరు ఖద్దరు, అంచు పంచెలు, రకరకాల వస్త్రాలకు ప్రసిద్ధి అయిన పొందూరు మండలంలో చేనేతల కష్టార్జితం దళారుల చేతుల్లోకి వెళుతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అంత్యోదయ కార్డులు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక చేనేత కార్మికులు



ఆత్మహత్యలకు పాల్పడటం నిజంగా ప్రభుత్వాల వైఫల్యాలకు నిదర్శనమని తెలియజేశారు. ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు చేనేతలను ఉద్దేశించి మాట్లాడుతూ నేడు చేనేత రంగం ప్రస్తుతం ప్రభుత్వ విధానాలవలన కుదేలై పోతుందని, పెరుగుతున్న నూలు, పట్టు రేట్ల వలన చేనేత కార్మికులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో పార్టీ చేనేత కమిటీ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చేనేతల సమస్యల మీద నివేదికలు అందిస్తామని, వాటి పరిష్కారానికి ఖచ్చితంగా పోరాడుతామని తెలియజేశారు. అలాగే రాష్ట్రంలోని ప్రతి చేనేత కార్మికుడిని వ్యాపారవేత్తగా తయారుచేయడమే జనసేన ధ్యేయమని తెలియజేశారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులకు పవన్ కళ్యాణ్‌కి చేనేత కళ పట్ల పవన్ కళ్యాణ్‌కి ఉన్న ప్రేమను తెలియచేసి చేనేతకు పవన్ కళ్యాణ్ బ్రాండ్ అంబాసిడర్ గా ఉండటాన్ని మరొకసారి గుర్తు చేసి జనసేన పార్టీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి బేతపూడి విజయ శేఖర్, పార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగం వైస్ చైర్మన్ ప్రియాంక బరాటం, ఉత్తరాంధ్ర వీర మహిళా విభాగం రీజనల్ కోఆర్డినేటర్‌లు నాగలక్ష్మి, కిరణ్ ప్రసాద్, ఆముదాలవలస నియోజకవర్గ ఇన్చార్జ్ పేడాడ రామ్మోహన్, రాష్ట్ర చేనేత వికాస విభాగం ప్రధాన కార్యదర్శి పర్వతం మధు, రాష్ట్ర చేనేత వికాస విభాగం కార్యదర్శులు జంజనం సాంబశివరావు మరియు చింత గోవర్ధన్గోవర్ధన్, పార్టీ మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కోఆర్డినేటర్ వెంకటమారుతి రావు, ఏచర్ల నియోజకవర్గం నాయకులు సయ్యద్ కాంతిశ్రీ, అర్జున్ భూపతి, రాజాం నియోజకవర్గం నాయకులు ఎన్ని రాజు జనసేన పార్టీ నాయకులు, చేనేత కళాకారులు పాల్గొన్నారు.

## జనసేన నాయకుల ముందస్తు అరెస్టు



**ఆముదాలవలస (జనస్వరం) :** శ్రీకాకుళంలో జగన్మోహన్ రెడ్డి పర్యటన నిమిత్తం ఆమదాలవలస నియోజకవర్గ ఇంచార్జి పేడాడ రామ్మోహన్ రావును వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీసులు ఉదయం 5:00 గంటలకి అరెస్ట్ చేశారు. ఈ విషయంపై పేడాడ రామ్మోహన్ రావు మాట్లాడుతూ ఎక్కడ జగన్ రెడ్డి చేసే అక్రమాలు, ప్రజలను నమ్మించి మోసం చేసిన హామీలు గురించి నిలదీస్తానని భయపడ్డారన్నారు. ముఖ్యంగా ఆమదాలవలస షుగర్ ఫ్యాక్టరీ గురించి నిలదీస్తాననే భయంతోనే నన్ను అరెస్ట్ చేయించారు. ఇది సరైన పద్ధతి కాదని త్వరలోనే ప్రజలు దీనికి సరైన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.

## డొక్కాసీతమ్మ ఉచిత అన్నదాన శిబిరం



**ఉరవకొండ (జనస్వరం) :** ఉరవకొండ స్థానిక గవిమఠంలో జనసేన పార్టీ స్టేట్ ప్రోగ్రామింగ్ జనరల్ సెక్రెటరీ పి.భవానీ రవికుమార్ సహకారంతో జనసైనికులు మల్లికార్జున, విశ్వనాధ్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత అన్నదాన శిబిరం 15వ వారం దిగ్విజయంగా పూర్తయిందని జనసైనికులు తెలిపారు. వారు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో అన్నదాన శిబిరం ఏర్పాటు చేయడం గొప్పగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సునీల్, నాగేంద్రం, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## పెనుకొండ నియోజకవర్గ గ్రామాల్లో పర్యటన

**పెనుకొండ, (జనస్వరం) :** పెనుకొండ మండలం రాంపురం పంచాయతీ మరువపల్లిలో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకుడు కుమార్, పెనుగొండ మండల కన్వీనర్, మహేష్, ఆధ్వర్యంలో మండల కమిటీ సభ్యులు నాయకులు పర్యటించారు. క్రియాశీలక సభ్యత్వం చేసుకున్న సభ్యులకు కిట్లు పంపిణీ చేసి గ్రామాల్లో ఉన్న సమస్యలు డ్రైనేజీ, సీసీ రోడ్లు వీధి లైట్స్ లాంటి సమస్యలు తెలుసుకుని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామని గ్రామస్తులుకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కుమార్, మండల కన్వీనర్, మహేష్, ఉపాధ్యక్షులు మంజునాథ్, సురేష్, నాయకులు రాజేష్, హరి, నాయక్, వెంకటరెడ్డిపల్లి ప్రదీప్, కార్యదర్శి నారాయణ, సంయుక్త కార్యదర్శి అజయ్, రాంపురం పంచాయతీ నాయకులు, బద్రి, ప్రసాద్, సురేష్, శ్రీనివాసులు, లోకేష్, నాగార్జున, జనార్దన్, ఓబులేసు, రమేష్, రాము, చంద్ర, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## రాజంపేటలో క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ



రాజంపేట, (జనస్వరం) : రాజంపేట ఇంఛార్జ్ మలిశెట్టి ఆదేశాల మేరకు జనసేన రాజంపేట మండల కార్యకర్తల క్రియాశీలక కిట్ల పంపిణీ చేశారు. పంపిణీ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు విరివిగా పాల్గొని జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ ఈ ఇన్సూరెన్స్ సభ్యత్వం కార్యకర్తలకు భరోసాగా ఉపయోగపడుతుందని తెలియజేశారు. కార్యకర్తలు సద్వినియోగం చేసుకున్నందుకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. అదే విధంగా రాజంపేట మండల జనసేన కార్యకర్త యాక్సిడెంట్ లో చనిపోయిన పాచికల బుజ్జయ్యకు తప్పక న్యాయం జరుగుతుందని జనసేన నాయకులు తెలియజేశారు. పవన్ కళ్యాణ్ ప్రజాసేవలో కౌలు రైతలను ఆదుకుంటుంటే వైసిపి నాయకులకు కడుపు మంటగా ఏవేవో మాట్లాడుతున్నారు. ప్రజలందరు పవన్ కళ్యాణ్‌ను సీఎం కావాలని కోరుకుంటున్నారని తెలియజేశారు. జనసేన ప్రభంజనాన్ని ఎవరు అడ్డుకోలేరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట జనసేన కార్యకర్తలతో పాటు, జనసేన రాష్ట్రనాయకులు తాటంశెట్టి నాగేంద్ర, ముకురం చాంద్, రాష్ర చేనేత వికాస కార్యదర్శి రాతాల రామయ్య, కడప జిల్లా లీగల్ సెల్ ఉపాధ్యక్షులు కత్తి సుబ్బరాయుడు, వెంకటేశ్వర రావు, యం వెంకటేశ్వర రావు, తాళ్ళపాక శంకరయ్య, బండ్లరాజేష్, పోలిశెట్టి శ్రీనివాసులు పాల్గొని పవన్ కళ్యాణ్ సీఎం అయితే ప్రజలకు న్యాయం చేస్తారని తెలియజేశారు.

## మద్దికేర మండలంలో పర్యటించిన జనసేన నాయకులు

**పత్తికొండ, (జనస్వరం) :** మద్దికేర మండలం భోజనం పేట గ్రామంలో జనసేన పార్టీ మండల నాయకుడు గద్దల రాజు ఆధ్వర్యంలో జనసేన ప్రజా పోరాట యాత్ర కొనసాగించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకుడు సీజీ రాజశేఖర్ మాట్లాడుతూ భోజనం పేట గ్రామంలో అనేక సంవత్సరాల నుంచి ప్రధాన సమస్య తాగునీరు ఎన్ని ప్రభుత్వాలు మారినా ఈ ఊరి ప్రజలు జీవితం మాత్రం మారడం లేదన్నారు. అదేవిధంగా ఈ గ్రామంలో వీధిలైట్లు సరిగ్గా లేవు వీధిలైట్లు లేకపోవడంతో ఈ గ్రామంలో ప్రజలు రాత్రి సమయం



లో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. అలాగే ఈ గ్రామానికి తారు రోడ్డు ఏర్పాటు చేస్తామని చెప్పి శంకుస్థాపన కూడా చేశారు. కానీ ఇంతవరకు గ్రామానికి రోడ్డు వేయలేదని తెలిపారు. ఈ గ్రామంలో సిసి రోడ్లు సరిగా లేవు, డ్రైనేజీ వ్యవస్థ, సైడ్ కాలవలు, ఈ గ్రామంలో ఏర్పాటు చేయలేదు. గ్రామ స్వరాజ్యం అంటే ఇదేనా, గాంధీజీ కన్నా కళలు గ్రామ స్వరాజ్యం రావాలంటే జనసేన పార్టీ అధికారంలోకి రావాలి. ఇప్పటికైనా పాలకులు పోవాలి, సేవకులు రావాలి, ఇప్పటికైనా పత్తికొండ నియోజకవర్గంలో ఉన్న గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలంటే జగన్ పోవాలి, పవన్ రావాలి, జనసేన పార్టీ అధికారంలోకి వస్తే, అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చూపిస్తాం, జనసేన పార్టీ పత్తికొండ నియోజకవర్గంలో ఎలక్షన్ ఎప్పుడు వచ్చినా జనసేన పార్టీదే విజయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఎర్రి స్వామి, మహబూబ్, బాషా, గోపి, రామచంద్ర, వంశీ, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతు భరోసా యాత్ర పోస్టర్లను ఆవిష్కరణ




**చీపురుపల్లి, (జనస్వరం) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేపట్టిన జనసేన కౌలు రైతు భరోసా యాత్రలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆత్మహత్య చేసుకున్న 3 వేల మంది కౌలు రైతుల కుటుంబాలకు 30 కోట్ల రూపాయలు పార్టీ అందిస్తుంది. ఈ కార్యక్రమం దృష్ట్యా టీం పిడికిలి వారి అందిస్తున్న ఆటో, గోడ పోస్టర్లను చీపురుపల్లి నియోజవర్గం మూడు రోడ్ల కూడలిలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్ది వెంకటేష్, బోడసింగి రామకృష్ణ, అగురు వినోద్ కుమార్, ఎడ్ల సంతోష్, బైరెడ్డి మణికంఠ, ఏడ్చర్ల లక్ష్మీ నాయుడు, భాస్కర్ రావు, చిన్నంనాయుడు, మన్ని పూరి గణపతి, యేసు, ముల్లు జగదీష్, గొల్ల బాబు, రమణ, మనోహర్, సురేశ్ కుమార్, కనకరాజు, సూరిబాబు జనసైనికులు, నాయకులు పాల్గొన్నారు.

## రామచంద్రపురంలో ఆత్మీయ సమావేశం



**రామచంద్రపురం, (జనస్వరం) :** స్థానిక నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు రూరల్ మండల అధ్యక్షులు పోతాబత్తుల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో తోటపేట గ్రామ జనసేన కమిటీ వేశారు. అలాగే జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ క్రియాశీలక కార్యకర్తలకు ఏర్పాటు చేసిన యాక్సిడెంటల్ బీమా రూ.5లక్షల ఇన్సూరెన్స్ కిట్లను తోటపేట గ్రామ జనసేన పార్టీ క్రియాశీలక కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల జనసేన నాయకులు ముప్పనపల్లి గణేష్, రూరల్ వైస్ ప్రెసిడెంట్ గుబ్బల శ్రీనివాస్, తోటపేట జనసేన నాయకులు అల్లం చంటి, 4వ వార్డు మెంబర్ దాకమూరి అప్పలకొండ, బోనంశ్రీనివాస్, అల్లంపద్మనాభం, వెంకటాయ పాలెం జనసేన నాయకులు కణితి రాంబాబు, తోట రామకృష్ణ, తదితర తోటపేట జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## జనసైనికులకు పార్టీ అండగా నిలుస్తుంది

### - జనసేన పీఏసీ సభ్యులు పంతం నానాజీ



**కాకినాడ, (జనస్వరం) :** కరప మండలం పెదకొత్తూరు గ్రామంలో గత సంవత్సరం జరిగిన జాతరలో వైసీపీ నాయకులు కక్షతో స్థానిక జనసైనికులపై అక్రమ కేసులు బనాయించగా కోర్టు వారి కేసుని కొట్టివేసిన కారణంగా, జనసైనికుల తండ్రులు, జనసేన పార్టీ పెద్దలు కలిసి కాకినాడలో జనసేన పార్టీ పీఏసీ సభ్యులు, కాకినాడ రూరల్ ఇంచార్జ్ పంతం నానాజీకి కృతజ్ఞతలు తెలియజేసారు. ఆనాడు జనసైనికులకు, వారి కుటుంబ సభ్యులకు అండగా నిలబడి, ధైర్యం చెప్పినందులకు ధన్యవాదములు తెలియచేసిన జనసైనికులు. వారందరికీ నానాజీ అభినందనలు తెలుపుతూ, జనసైనికులకు ఎప్పుడు ఏ కష్టం వచ్చిన జనసేన పార్టీ అండగా నిలుస్తుందని తెలియజేశారు.

## జనసేన నాయకులు ఆధ్వర్యంలో 'పల్లె పల్లెకు జనసేన'



గజపతినగరం, (జనస్వరం) : నియోజకవర్గంలో పల్లె పల్లెకు జనసేన కార్యక్రమంలో భాగంగా 5వ రోజు డోలపాలెం, కాలంరజపేట, ఎన్‌జీఆర్ పురం గ్రామాల్లో మర్రాపు సురేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గం నాయకులు కలిగి పండు, హరీష్ నాని, కడమల శ్రీను, పెనుమజ్జి ఆది నారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీ లక్ష్యాలను సిద్ధాంతాలను కరపత్రాలు ద్వారా ప్రజలకు వివరించారు. అలాగే ఈ వైసిపి ప్రభుత్వం వైఫల్యాన్ని ఎండగట్టారు. ఈ కార్యక్రమంలో శంకర్, సంతు, చలం, సురేష్, శ్రీను, యశ్వంత్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## కోడుమూరు జనసైనికుల ఆత్మీయ సమావేశం



కోడుమూరు (జనస్వరం) : నియోజకవర్గంలోని పసుపల గ్రామంలో జనసేన పార్టీ బలోపేత దిశగా కార్యకర్తలకు జనసేన నాయకులు దిశా నిర్దేశం చేశారు. జనసేన నాయకులు మాట్లాడుతూ మన జిల్లాలో జరిగిన కౌలు రైతు సభ విజయవంతంగా జరిగిందన్నారు. ఇలాగే ప్రతి ఒక్కరూ పార్టీ పట్ల నిబద్ధతతో ఉంటూ పార్టీ అభివృద్ధి కోసం పని చేయాలన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయాలను, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు నియోజకవర్గ నాయకులు ఆకెపోగు రాంబాబు, కృష్ణ బాబు, కైసర్, రాజు జనసేన నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వై బజారి, పసుపుల గ్రామ జనసైనికులు పాల్గొన్నారు.

## రైతులకు ధాన్యం బకాయిలు చెల్లించాలి

### కొఠారు ఆదిశేషు డిమాండ్

దెందులూరు (జనస్వరం) : దెందులూరు నియోజకవర్గం, కొవ్వలి గ్రామంలో రైతులకు ధాన్యం బకాయిలు తక్షణమే చెల్లించాలని కోరుతూ రైతులు చేపట్టిన రిలే నిరాహార దీక్షకు మద్దతుగా దెందులూరు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కొఠారు ఆదిశేషు సంఘీభావం తెలపడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఒక్క కొవ్వలి గ్రామంలోనే 19 కోట్ల రూపాయల బకాయిలు చెల్లించవలసి ఉండగా, 8కోట్లు మాత్రమే చెల్లించారు 2 నెలలు దాటినా ఎటువంటి కదలిక లేపోవడంతో రైతన్నలు రిలే దీక్షలు చేపట్టారని అన్నారు. దెందులూరు జనసేన పార్టీ నుండి రైతుల తరుపున పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దెందులూరు నియోజకవర్గ ఐ.టి విభాగ కో ఆర్డినేటర్ ఏనుగు రామకృష్ణ, నియోజకవర్గ నాయకులు రాంకీ, పూజారి సీతారాం, ఇంటూరి కృష్ణ, నేతి రామకృష్ణ పాల్గొన్నారు.



# పవనన్న ప్రభుత్వంలో విద్యా వ్యవస్థకు మహర్దశ

- ప్రతి పాఠశాల, కళాశాలలో అత్యాధునిక బ్రాడ్ బాండ్ ఇంటర్నెట్ సౌకర్యం, డిజిటల్ క్లాసు రూములు ఏర్పాటు చేస్తాం
- ఉపాధ్యాయుల కొరత లేకుండా ప్రతి ఏటా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేస్తాం
- ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో సాంకేతిక కళాశాలల్ని ఏర్పాటు చేస్తాం
- డిగ్రీ, పీజీలు చదివే 18 ఏళ్ళు నిండిన విద్యార్థినులకు స్కూటీ తరహా మోపెడ్‌లు ఉచితంగా అందిస్తాం
- జాతీయ విద్యావిధానం ప్రకారం ఇంగ్లీష్ మీడియాన్ని ప్రోత్సహిస్తూ తెలుగు మాధ్యమాన్ని గౌరవిస్తాం
- వైసిపి ప్రభుత్వ అమ్మఒడి డబ్బు ఎనభై శాతం మేర వృధా అవుతోంది తప్పించి విద్యా లక్ష్యాలను నెరవేర్చట్లేదు
- పవనన్న ప్రజాబాటలో జనసేన పార్టీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి

నెల్లూరు సిటీ (జనస్వరం) : నియోజకవర్గంలో జనసేన నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 43వ రోజున స్థానిక మైపాడు రోడ్డు పి.సి. నాయుడు నగర్‌లో నిర్వహించారు. ఈ ప్రాంతంలోని ప్రతి ఇంటికి వెళ్ళి ప్రతి కుటుంబాన్ని పలకరించిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను అధ్యయనం చేసి పరిష్కారం దిశగా పోరాడుతామని భరోసా కల్పించారు. కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని విమర్శించారు. మెగా డీఎస్సీ చేపట్టి



పాఠశాలల్లో ఉపాధ్యాయ ఖాళీలన్నీ భర్తీ చేస్తామని పాదయాత్రలో హామీ ఇచ్చిన నాటి ప్రతిపక్ష నేత నేటి సీఎం జగన్ ఆ హామీని విస్మరించి ఇప్పుడు నాడు నేడు పేరుతో హంగులు చూపించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అమ్మఒడి పేరుతో ప్రజలకు ఉచితంగా వేస్తున్న డబ్బు విద్యా వ్యవస్థ మెరుగుకు దోహదం పడుతుందా, లక్ష్యాలను అందుకుంటుందా పర్యవేక్షించే పరిస్థితే కనపడడం లేదన్నారు. ఎనభై శాతానికి పైగా అమ్మఒడి డబ్బు వృధా అవుతోందని, విద్యార్థులకు మెరుగైన బోధనా వసతులు కల్పించేందుకు ఉపయోగిస్తే లక్ష్యాలు నెరవేరుతాయన్నారు. విద్యావ్యవస్థలో సమూల మార్పులు జరిగి పేద విద్యార్థులకు అత్యుత్తమ బోధన అందాలంటే పవన్ కళ్యాణ్‌ని ప్రజలందరూ ఆశీర్వదించి సీఎంగా గెలిపించుకోవాలని కోరారు. పవనన్న ప్రభుత్వంలో ప్రతి పాఠశాల, కళాశాలలో అత్యాధునిక బ్రాడ్ బాండ్ ఇంటర్నెట్ సౌకర్యం, డిజిటల్ క్లాసు రూములు ఏర్పాటు చేస్తామన్నారు. ఉపాధ్యాయుల కొరత లేకుండా ప్రతి ఏటా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేస్తామన్నారు. డిగ్రీ, పీజీ చదువులు చదివే 18 ఏళ్ళు నిండిన విద్యార్థినులకు స్కూటీ తరహా మోపెడ్‌లు ఉచితంగా అందిస్తామన్నారు. జాతీయ విద్యావిధానం ప్రకారం ఇంగ్లీష్ మీడియాన్ని ప్రోత్సహిస్తూ తెలుగు మాధ్యమాన్ని గౌరవిస్తామన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో సాంకేతిక కళాశాలల్ని ఏర్పాటు చేస్తామన్నారు. జూనియర్, డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలలు, యూనివర్శిటీలలో కాంట్రాక్టు అధ్యాకులకు న్యాయం చేస్తామని, విద్యార్థులు అధ్యాపకుల నిష్పత్తికి తగినట్లుగా నూతన నియామకాలు చేపడతామన్నారు. జనసేన పార్టీ షణ్ముఖ వ్యూహంలో భాగంగా పవన్ కళ్యాణ్ ఇప్పటి నుండే ఈ దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం జగన్‌కు జనసేన అంటే ఎందుకు అంత భయం

### శ్రీకాకుళం జిల్లా జనసేన నాయకులు



శ్రీకాకుళం, (జనస్వరం) : శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ కార్యాలయంలో ఆమదాలవలస జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పేడాడ రామ్మోహన్ రావు విలేకర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యా జగన్ రెడ్డి మీకు జనసేన నాయకు లంటే ఎందుకు అంత భయం మీరు చేసే ఇసుక దందాలు, మీరు ఇచ్చిన హామీలు మరి ముఖ్యంగా మీరు ఆమదాలవలస నడిబొడ్డున మీరు షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తానని ఇచ్చిన హామీని ఎక్కడ నిలదిస్తారని హుటాహుటిన తెల్లవారి జామున 5 గ కి పోలీస్ లని పంపి అరెస్ట్ చేశారు. జగన్ అరెస్ట్ లతో మీరు మమ్మల్ని అపగలరేమో గాని ప్రజల పవన్ రావాలి పాలన మారాలి అనే బలమైన స్వరాన్ని మీరు మార్చలేరని పేర్కొన్నారు. అలాగే పాతపట్నం ఇంచార్జి గేదెల చైతన్య మాట్లాడుతూ వంశధార నిర్వాసితుల 2013 భూ పరిహార చట్టం ప్రకారం ఎందుకు న్యాయం చేయలేదని ప్రశ్నించారు. అనంతరం టెక్కలి నియోజక వర్గ ఇంచార్జి కణితి కిరణ్ మాట్లాడుతూ గతంలో టెక్కలి నియోజకవర్గ పాదయాత్రలో భాగంగా జగన్ హామీ ఇచ్చినట్టు 1108 జీఓ ఎందుకు రద్దు చేయలేదు. రైతులు, గ్రామస్థులు, ఉద్యమ కారులు మీద పెట్టిన కేసులు ఎందుకు ఎత్తివేయలేదు. ఉత్తర ఆంధ్ర సృజల స్రవంతి కోసం వచ్చే బడ్జెట్‌లో ఎన్ని నిధులు కేటాయిస్తున్నారో ఎందుకు చెప్పలేక పోయారని డిమాండ్ చేశారు.

## రోగులకు పండ్లు పంపిణీ

గుంటూరు (జనస్వరం) : జనసేన పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు నేరెళ్ళ సురేష్ జన్మదిన వారోత్సవాలలో భాగంగా అమరావతి రోడ్‌లోని ఫీవర్(ఐడియా) హాస్పిటల్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు నగర కమిటీ కార్యదర్శులు, కార్యనిర్వాహక కార్యదర్శులు గుండాల శ్రీనివాసరావు, బొడ్డుపల్లి రాధాకృష్ణ, కొర్రాశ్రీను నాయక్, అన్నదాసు వెంకట సుబ్బారావు, సూదా నాగరాజు, సోమి ఉదయ్, పుల్లంశెట్టి ఉదయ్, పావులూరి కోటేశ్వరరావు, బండారు రవీంద్ర, కారుమంచి చంద్రబాబు నాయుడు, తోట కార్తిక్, తిరుమలశెట్టి కిట్టు, అబ్బు నాగరాజు పాల్గొన్నారు.



# ఇసుక, మట్టి దోపిడీ రుజువు చేస్తా

### మండపేట జనసేన ఇంచార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ సవాల్

మండపేట (జనస్వరం) : అవినీతి సామ్రాట్ లైన సీనియర్లు ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావులు కలిసి నియోజకవర్గంలో కోట్లాది సొమ్మును దోపిడీ చేస్తున్నారని మండపేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇంచార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ విమర్శించారు. ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు కుమ్మక్కై అవినీతి రాజకీయాలు చేస్తూ తమపై బురద చల్లుతూ, నోరు వుంది కదా అని ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే పడటానికి ఎవరూ సిద్ధంగా లేరని హితవు పలికారు. తనపై ఎమ్మెల్సీ తోట చేసిన వ్యాఖలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తాను జోగేశ్వరరావు సోదరులమని తమ మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ ఉందని తోట ఆరోపించారని వాస్తవానికి వేగుళ్ళ ఇంటి పేరు తప్పితే జోగేశ్వరరావుకు తనకు ఎలాంటి బంధుత్వం లేదని స్పష్టం చేసారు. ఏనాడు జోగేశ్వరరావును అన్నయ్య అని కూడా తాను పిలవలేదని ఇంకా ఆ మాటకొస్తే తోటనే అన్నయ్య అంటూ ఇప్పటికీ సంభోదిస్తానని పేర్కొన్నారు. అసలు కుమ్మక్కు రాజకీయాలు చేస్తుందని ఆరోపించారు. 2017 నుండి రెండేళ్ల పాటు తాను వైసీపీ ఇంచార్జి గా ఉండగా అప్పటి ఎమ్మెల్యే వేగుళ్ళ తనను ఎన్నో వేధింపులకు గురిచేసారని, తనపై అక్రమంగా 12 కేసులు ఎమ్మెల్యే వేగుళ్ళ బనాయించారని పేర్కొన్నారు. పైగా ప్రజా పోరాటాలను చేసిన తనపై రౌడీ షీటు వేశారని అలాంటి రాజకీయ ప్రధాన ప్రత్యర్థి జోగేశ్వరరావుకు తనకు లింకులు పెట్టడంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కేవలం మండపేట నియోజకవర్గంలో జనసేనకు ఉన్న ఆదరణ, తనపై ప్రజలు చూపుతున్న అభిమానం చూసి ఓర్వలేక తనను ఆర్థికంగా దెబ్బ తీయాలని తనపై కుట్ర పన్నారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో ఓటమి భయంతో జనసేన ఉంటే తమకు రాజకీయ భవిష్యత్ ఉండదని భావించి పథకం ప్రకారం ఇద్దరు ఒకటయ్యారని ఆరోపించారు. ఇద్దరు కలిసి కోట్లాది రూపాయల



దోచుకుంటున్నారని విమర్శించారు. ఇద్దరు కలిసి అవినీతి చేస్తూ ఊక విమర్శలు చేసుకుంటున్నారని ఆరోపించారు. గాడిద గాడిద అంటూ విమర్శలు చేసుకుంటూ గాడిదకు నెమర లేని విధంగా వీరిద్దరూ నెమరకుండా ప్రజా సొమ్ము దిగమింగుతున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. గతంలో రూ.15 కోట్లు ఇసుకలో తోట దోచేసారని ఆరోపించి నానా హైడ్రామా చేసిన ఎమ్మెల్యే వేగుళ్ళ తనకు వాటా వస్తుండటంతో మౌనం వహించారని ఆరోపించారు. తాతపూడిలో ఎస్సీల పేరిట ప్రతి రోజు వేలాది ఇసుక అక్రమంగా తరలిస్తుండగా ఎమ్మెల్యే వేగుళ్ళ నోరు మెదపడం లేదని దీని వెనుక ఇద్దరికీ రోజు రూ 30 లక్షలు జేబుల్లో వెళుతున్న మాట వాస్తవం కాదా అంటూ ప్రశ్నించారు. కేశవరం చెర్వు అక్రమ మట్టి తవ్వకాలు చేపడితే ఎందుకు ప్రశ్నించడం లేదని పేర్కొన్నారు. ఇలా నియోజకవర్గ పరిధిలో పెద్ద ఎత్తున ప్రజా ధనం దోచుకుంటున్నారని ఆరోపించారు. తాను చేసిన అన్ని ఆరోపణలు రుజువు చేస్తానని సవాల్ చేశారు. ద్వారపూడి రహదారి నిర్మాణానికి సంబంధించి తోట కాంట్రాక్టర్ నుండి కమిషన్ అడిగిన ఆరోపణలకు తాను కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. దీన్ని స్వయంగా ఆ కాంట్రాక్టర్ తనను చెప్పారని పేర్కొన్నారు. అన్ని అవినీతి ఆరోపణలపై బహిరంగ చర్చ వేదిక ఏర్పాటు చేస్తే తాను సిద్ధంగా ఉన్నట్టు పేర్కొన్నారు. తనను కించ పర్చేలా స్థాయి కోసం తోట వెంపర్లు పడుతున్నారని తాను వారిద్దరి కంటే ఆర్థికంగా చాలా చిన్నవాడినని, సామాన్యుడినని పేర్కొన్నారు. రూ.70 కోట్లలతో ఎమ్మెల్సీ పదవి కొనే స్థాయి తనది కాదన్నారు. తాను, తన అనుచరులు ఎవరైనా తప్పు చేసినట్లు రుజువైతే ఎలాంటి చర్యలకైనా సిద్ధంగా ఉంటామని సవాల్ విసిరారు. విచారణ, దర్యాప్తు చేపట్టి తప్పు చేస్తే దండించే అధికారం ప్రభుత్వానికి ఉంటుందని చెప్పారు. మండపేట ప్రజలు అన్ని ట్రిక్కులు గమనిస్తున్నారని ప్రజా క్షేత్రంలో రాబోయే ఎన్నికల్లో తగిన జవాబు ఇస్తారని పేర్కొన్నారు. ఇప్పటికైనా లాలూచీ రాజకీయాలు మనుకోవలాని హితవు పలికారు.

# ఉపముఖ్యమంత్రి వ్యాఖ్యలు సరికాదు

### జనసేన నాయకులు డాక్టర్ యుగంధర్ పొన్న

**కార్వేటి నగరం, (జనస్వరం) :** కార్వేటి నగరం మండల కేంద్రంలో ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి తిరుపతి ప్లీనరి సమావేశంలో పవన్‌కళ్యాణ్‌ను ఉద్దేశించి మాట్లాడిన సందర్భంగా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యుగంధర్ పొన్న మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ మాట ఎత్తాలంటే మాటలు రాని ఉప ముఖ్యమంత్రి తిరుపతిలో మాట్లాడుతుంటే ఎంగిలి మింగి మాట్లాడాల్సిన అవసరం వుందా అని నేను అడుగుతున్నాను. ఏ నేరమూ చేయని నాయకుడు మా జనసేనాని అని ఉద్ఘాటించారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ మహేషానికి కొమ్ములు విరగ్గొట్టి, కింద కూర్చోబెట్టి జనసేన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని తెలిపారు. పవన్ కళ్యాణ్ ఎవరి దగ్గర ప్యాకేజీ తీసుకోవాల్సిన అవసరం, ఆవశ్యకత లేదని ఎద్దేవా చేశారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో స్వామి మీ ఓటమి తప్పదని, డిపాజిట్ కూడా రాదని, రాజకీయ సన్యాసం తప్పదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోటీశ్వరుడైన పవన్ కళ్యాణ్ ఆ స్థాయిని వదిలి, పేదల కోసం దిగి వచ్చిన ఆపద్భాంధవుడు. మా నాయకుడు నడిచి వస్తే మీరు తట్టుకోగలరా? మా నాయకుడు ముఖ్యమంత్రి అయితే సంపద సృష్టించే సంక్షేమ పథకాలు అమలు చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. మీరేం చేస్తున్నారంటే కాపు నేస్తంలో నలభై ఒకవేల పేర్లు గల్లంతు చేశారని, రాజధాని భూములను అమ్ముతున్నారని, చీకటి జీవోలు జారీ చేస్తున్నారని, మద్యలో ప్రమాదకరమైన రసాయనాలు కలిపి అమ్ముతున్నారని, దివ్యాంగుల పై దాడి చేస్తున్నారని, అమ్మ ఒడిని అపహాస్యం పాలు చేస్తున్నారని, ప్రశ్నిస్తే పాలు నీళ్ల లేకుండా చేస్తున్నారని, ఉద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడినట్లు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ రాష్ట్రంలో పెరిగిపోతున్న అప్పులు, రెవెన్యూ లోటు తప్ప మీరు సాధించిన అభివృద్ధి ఏమి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల అభివృద్ధి చెందలేదని, ఎస్సీ కార్పొరేషన్ ఎక్కడ, ఆ నిధులు ఏమయ్యాయి, పేదలు విద్యావంతులు అయ్యారు ఉద్యోగాలు ఎక్కడ? జాబ్ క్యాలెండర్ ఏమైంది? వైన్ క్యాలెండర్ తప్ప అని తీవ్రంగా విమర్శించారు. మహిళలను లక్షాధికారులను చేస్తామన్నారు, ఒక్క మహిళ అయినా ఈ నియోజకవర్గంలో లక్షాధికారి అయ్యారా అని ప్రశ్నించారు. పేదల



ఆనందంగా లేరు, బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారని ఎద్దేవా చేశారు. నిత్యావసర ధరలు ఆకాశాన్నంటి కొనలేని పరిస్థితుల్లోనూ పోషక ఆహారాన్ని కూడా కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మాకు సిగ్గుగా ఉంది మిమ్మల్ని మాట్లాడటానికి, మీ ప్రభుత్వం గురించి చెప్పడానికి అని విమర్శించారు. పవన్ కళ్యాణ్ అంటే శక్తి, అజ్ఞానంతో కూడుకున్న శక్తి అని, పవన్ కళ్యాణ్ అంటే జ్ఞాన వికాసం, గత కాలపు తప్పులను సరిదిద్ది నవ యానం వైపు నడిపించడం అని, పవన్ కళ్యాణ్ అంటే త్యాగం దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం తనను తాను అనిపించుకోవడం అని కొనియాడారు. సినిమాలు గ్రాఫిక్స్ తో కూడుకున్నవి అది వాస్తవం, దానిని అవకాశాలను చేయటం కాదు, సినిమాలు తీయడం ఎంత కష్టమో, అది తెలిసి కూడా తన కష్టార్జితాన్ని నిరుపేదల కోసం వెచ్చించడానికి వెనుకాడని దానవీర శూర కర్ణుడు పవన్ కళ్యాణ్ కర్ణుడు అని ఉద్ఘాటించారు. మీ అభివృద్ధిని చూసి మా నాయకుడికి కళ్ళు మంట కాదు, కౌలు రైతులు విస్మరించిన మీ అసమర్థతను చూసి మాకు విస్మయం కలుగుతోందని ఎద్దేవా చేశారు. ఈ రాష్ట్రానికి వెన్నుముక రైతులు, కౌలు రైతులు, ఆ కౌలు రైతుల ఆత్మహత్యలు చేసుకుంటే మూడు వేల మందికి పరిహారము ఇవ్వలేని దద్దమ్మ ప్రభుత్వం మీద అని ఎద్దేవా చేశారు. ఈ రాష్ట్రాన్ని ఎవరూ పట్టించుకోక పోయినా నేను పట్టించుకుంటున్నాని చెప్పి 30 కోట్ల రూపాయలతో మూడు వేల మంది కౌలు రైతులను ఆదుకుంటున్న మా నాయకుడు పవన్ కళ్యాణ్ రియల్ హీరో అని తెలిపారు. పవన్ కళ్యాణ్ కథానాయకుడు కాదు, నాయకుడు. కథల నాయకుడు కాదు, ప్రజల నాయకుడని అభివర్ణించారు. ఈ రాష్ట్రంలో ఉన్న నిరుపేదలు, పేదలు, మధ్యతరగతి ప్రజలు, ఉన్నత వర్గం ప్రజలు ఓటు అనే వజ్రాయుధంతో మిమ్మల్ని ఓడించడం ఖాయం, 2023 ముందస్తు ఎన్నికలు వచ్చినా, 2024 సాధారణ ఎన్నికలు జరిగినా కాబోయే సీఎం పవన్ కళ్యాణ్ అని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శోభన్ బాబు, ఉపాధ్యక్షులు విజయ్, సురేష్ రెడ్డి, వెంకటేష్, బుజ్జి, ప్రధాన కార్యదర్శి నరేష్, నరసింహులు, నాయకులు కిషోర్, రాజమన్నార్, జనసైనికులు పాల్గొన్నారు.

# మైనార్టీ ముస్లింలను మోసం చేసిన జగన్ ప్రభుత్వం

### జనసేన నాయకులు షేక్ మహబూబ్ మస్తాన్



**ఆత్మకూరు, (జనస్వరం) :** సీఎం జగన్ మైనార్టీ ముస్లింలకు మోసం చేసిందని ఆత్మకూరు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, అనంతసాగరం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ మహబూబ్ మస్తాన్ పత్రిక విలేకరులతో మాట్లాడుతూ దులహన్ పథకం అమలు చేయడానికి ప్రభుత్వం దగ్గర నిధులు లేవని ప్రభుత్వ అధికారులు హైకోర్టుకు చెప్పారు. జగన్ రెడ్డి చేతకానీ పరిపాల నకు నిదర్శనమని మస్తాన్ మండిపడ్డారు. జగన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, ఇప్పుడున్న టిడిపి ప్రభుత్వం ముస్లింలకు దులహన్ పథకం కింద 50 వేలు ఇస్తే 2019లో మేము అధికారంలోకి వచ్చిన వెంటనే లక్ష రూపాయలు దులహన్ పథకం కింద ముస్లిం మైనార్టీలకు ఇస్తానని చెప్పారు. అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాల తర్వాత ఇప్పుడు మా దగ్గర దుల్హన్ డబ్బులు ఇవ్వలే నని చెప్పడం సరికాదని 90 శాతం ముస్లిం ఓట్లతో సీఎం అయిన జగన్ మాట తప్పడం మడమ తిప్పడం అనడానికి నిదర్శనమన్నారు. మూడు సంవత్సరాలు పూర్తయి పథకం తీసేయడం ముస్లింలకు అవమానించడం అని తెలియజేశారు. అదేవిధంగా యువత ఉపాధి స్థిరపడేందుకు స్వయం ఉపాధి కింద ఐదు లక్షలు ఇస్తానన్నారు. ఇంకా ముస్లిం మసీద్ మౌసన్లకు ఇమామ్లకు గౌరవ వేతనం కింద పదిహేను వేలు ఇస్తానన్నారు. ముస్లిం మైనార్టీలో ప్రమాదవశాత్తు చనిపోతే 5 లక్ష రూపాయలు ఇస్తానన్నారు. హజ్ యాత్రకు యాత్రకు వెళ్లే ముస్లింలకు ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ఎన్ని హామీలు ఇచ్చి ఏది కూడా ముస్లిం మైనార్టీలకు ఇవ్వకపోవడం వైసీపీ ప్రభుత్వం చేతకాని అదేవిధంగా రాబోయే ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు బుద్ధి చెప్తారన్నారు.

# పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

### చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత



**మదనపల్లె, (జనస్వరం) :** మదనపల్లె వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. చినుకు పడితే మార్కెట్లు నీటి నిల్వలతో బురద మయంగా మారుతుంది. పారిశుద్ధ్య పనులు నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో రైతులు తీసుకొచ్చిన టమాటా బురదలోనే క్రేట్లను పెట్టాల్సి వస్తోంది అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత తెలిపారు. వర్షపు నీరు వెళ్లే మార్గం లేకపోవడంతో నీరంత మార్కెట్ యార్డ్‌లో నిలబడిపోయి వాహనాల రాకపోకలతో ఇబ్బందిగా మారిం దని, హమాలీలు, రైతులు బురదతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండిప డ్డారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా మార్కెట్లోని కాలువలో జగన్ తో పాటు టమాటాలతో నిండిపోయి నీరు పోయేందుకు వీలు లేకుండా ఓడిపోయి ంది మార్కెట్లో వర్షపు నీరు నిలబడిపోయింది. ప్రస్తుతం వెయ్యి టన్నుల వరకు మార్కెట్‌కు వస్తున్నాయి. వచ్చిన హమాలీలు గ్రేడింగ్ చేస్తారు. ఇందులో ఎగు మతికి పనికిరాని పగిలిపోయిన కాయలను ఈ వ్యాపారులు ఏం చేస్తున్నారు. దీన్ని బయటకు తరలించడంతో వర్షపు నీరు పడి అధ్వానంగా మారిందని, గ్రేడింగ్ చేసేందుకు రైతులు ఇబ్బంది పడుతున్నారు. మార్కెట్లో వర్షపు నీరు వెళ్లేందుకు అంతర్గత డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాల్సి ఉంది గ్రేడింగ్ చేసిన టమాటాలు కుళ్లిపోయిన కాయలను నిల్వ పెట్టకుండా ఎప్పటికప్పుడు డంపింగ్ యార్డ్‌కి తరలిస్తే దుర్వాసన లేకుండా ఉంటుంది. అధికారులు చొరవ తీసుకొని మార్కెట్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని రైతులు వ్యాపారులు కోరుతున్నారని తెలిపారు. మార్కెట్లో పారిశుద్ధ్య పనులు చేయించి చెత్తాచెదారాన్ని కుళ్ళిపోయిన టమాటాలను దూరంగా తరలించే చర్యలు తీసుకోవాలని జనసేనపార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

## ప్రజా సమస్యలపై 'జనంలోకి - జనసేన' పోరాటయాత్ర

**గోనెగండ్ల, (జనస్వరం) :** గ్రామాల్లో నెలకొన్న త్రాగునీరు, డ్రైనేజి, సమస్యలను పరిష్కరించాలని జనసేన పార్టీ నాయకులు గానిగ బాషా, ఖాసీం సాహెబ్, మాలిక్ ఆధ్వర్యంలో మండల కేంద్రంమైన గోనెగండ్లలో సోమవారం రోజు జనంలోకి జనసేన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు అనునిత్యం కార్యకర్తలు ప్రజల్లో వుంటూ ప్రజాసమస్యల పరిష్కారం కోసం సైనికుల్లా పనిచేయుటకు కలసికట్టుగా రావాలని తెలిపారు. గ్రామాల్లో జనసేన ప్రజా పోరాట యాత్రలు నిర్వహించి సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు ప్రజా ప్రతినిధులపై అధికారులపై ఒత్తిడి పెంచి సమస్యలు పరిష్కరించేలా కృషిచేద్దామని అన్నారు. గోనెగండ్లలోని పలు విధుల్లో డ్రైనేజి సమస్యతో స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని చినుకు పడితే చిత్తడి చిత్తడిగా మారి ఇంటి పరిసరాల్లో మురికినిరు చెత్తా చెదారంతో దుర్వాసన వేదజల్లుతూ దోమల కాటుకు గురై అనారోగ్యాల భారిన పడుతున్నారని గ్రామాల్లో ఇలాంటివి సమస్యలు ఎన్నో విలయతాండవం చేస్తుంటే కనపడక పోవడం సిగ్గుచేటన్నారు. ప్రజల సహకారంతో జనసేన పార్టీ ఆధ్వర్యంలో జిల్లా అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి గ్రామాల్లో నెలకొన్న సమస్యల సాధన కోసం ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. గ్రామాల అభివృద్ధి కోసం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అభివృద్ధిని విస్మరిస్తే గుణపాఠం తప్పదని స్పష్టం చేశారు. ప్రతి సోమవారం రోజున నిర్వహించే జనంలోకి జనసేన కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని అలుపెరగని పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షఫీ, మాబాష, రవికుమార్, మహబూబ్ బాషా, అక్బర్, అలి బాషా, దూద్ పిరా, నబి రసూల్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్.లింగాలవలసలో జనసేనకు జననీరాజనాలు



**గజపతినగరం (జనస్వరం) :** పల్లె పల్లెకు జనసేన పార్టీ కార్యక్రమంలో భాగంగా ఆరో రోజు మంగళవారం గజపతి నగరం మండలం, ఎస్.లింగాల వలసలో గజపతినగరం జనసేన పార్టీ సీనియర్ నాయకులు మర్రాపు సురేష్ పల్లె పల్లెకు జనసేన కార్యక్రమంలో భాగంగా ఇంటిఇంటికి జనసేన సిద్దాంతాలతో కూడియున్న కరపత్రాలను పంచుతూ, జనసేన సిద్దాంతాలను ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఏ గ్రామానికి వెళ్లినా, ఏ ఇంటికి వెళ్లినా జనసేనకు జననీరాజనాలు పలుకుతున్నారని, ముఖ్యంగా యువత నుండి, మహిళలు నుండి, మరియు వృద్ధులు నుండి జనసేనకు ఒక్కసారి అవకాశం ఇద్దాం, అన్ని పార్టీలను చూసాం ప్రజలకు చేసేందేమి లేదు అని ఇప్పటి వరకు పాలించిన ప్రభుత్వాలపై దుయ్యబట్టడం ప్రజల్లో వచ్చే మార్పుకు సంకేతమన్నారు. ఇదే ఉత్సాహంతో ప్రజల్లోకి మరింత బలంగా వెళ్తామన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఆదాడ మోహనరావు, మిడతాన రవికుమార్, పండు, కుమిలి దాలి నాయుడు, కడమల శ్రీను, హరీష్ నాని, చలం, పెనుమజ్జి ఆదినారాయణ, పారాది గణేష్, పైల శ్రీను, కునుకు ఈశ్వరావు, మిర్తిపాటి సురేష్, సారికి శ్రీను పాల్గొన్నారు.

## అన్నపూర్ణమ్మ లాంటి అవ్వకు అండగా జనసేన

### - జనసేన ఎంపీటీసీ విక్రమ్



**ఆమదాలవలస, (జనస్వరం) :** ఆమదాలవలస నియోజకవర్గం పొందూరు మండలంలోని అన్నపూర్ణమ్మ అనే ఒక అవ్వకు 72 ఏళ్ల నిండిన ఇంకా పెన్షన్ రావట్లేదు. అవ్వ 50ఏళ్ల నుంచి జీవన ఉపాధి చేనేత వస్త్రాలు నెయ్యడం. ఇప్పటికీ అవ్వ ఉపాధి మీద ఆధారపడి కుటుంబం బ్రతుకుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న సిక్కోలు అంపిలి.విక్రమ్ వారి ఇంటికి వెళ్లి అవ్వని పరామర్శించి, కొంత ఆర్థిక సాయం చేశారు. అలాగే కొద్దీ రోజుల్లో అవ్వకి పెన్షన్ ఇచ్చేలా ఏర్పాటు చేస్తాం అని జనసేన పార్టీ తరుపున భరోసా ఇవ్వడం జరిగింది.

## వింతలు, విడ్డురాలు అన్ని మన రాష్ట్రంలోనే

**చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత**



**చిత్తూరు, (జనస్వరం) :** ఉద్యోగుల జీపీఎఫ్ ఖాతాల నుండి రూ. 800 కోట్లు మాయం అయిపోయాయి. జగన్ రెడ్డి ప్రభుత్వ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన అనేక వర్గాలలో ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఉన్నారు. కానీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత అన్ని వర్గాలతో పాటు ప్రభుత్వ ఉద్యోగులను కూడా జగన్ రెడ్డి మోసం చేశారు. వారంలో సీపీఎస్ రద్దు అని ఇప్పుడు అసాధ్యం అం టున్నారు. ఇప్పుడు ఏకంగా డీఏ ఏరియర్స్ సొమ్ము ఉద్యోగుల ఖాతాల్లో పడి నట్లే పడి మాయం అయిపోయాయి. ఇలా జరగడం మొదటిసారి కాదు, ఇది రెండవసారి. ఇలా ప్రభుత్వ ఉద్యోగుల ఖాతాల్లో నుండి డబ్బు వెనక్కి తీసు కోవడం అంటే రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నట్లు అర్థం. కానీ ఆర్థిక మంత్రి మాత్రం ఏ ఇబ్బందులూ లేవని అబద్ధాలు ఆడుతున్నారు. ప్రజ లారా! జగన్ రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాల మాటున ఆర్థిక క్రమశిక్షణను అస్సలు పాటించడం లేదు అనడానికి ఇది ప్రత్యక్ష ఉదాహరణ. ఇవన్నీ గమ నించి రాబోయే ఎన్నికల్లో ఒక్క అవకాశం జనసేనకు ఇవ్వాలని కోరుకుంటు న్నానని దారం అనిత తెలిపారు.

## షుగర్ ఫ్యాక్టరీపై ఇచ్చిన హామీ ఎక్కడ..?



**ఆమదలవలస నియోజకవర్గ ఇంచార్జి పేడాడ రామ్మోహన్ రావు**

**శ్రీకాకుళం (జనస్వరం) :** శ్రీకాకుళం జిల్లా జన సేన పార్టీ కార్యాలయంలో జనసేన నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఆమదాల వలస జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పేడాడ రామ్మోహన్ రావు విలేకర్లతో మాట్లాడుతూ అయ్యా జగన్మోహన్ రెడ్డి మీకు జనసేన నాయ కులు అంటే ఎందుకు అంత భయం ?? మీరు చేసే ఇసుక దందాలు మరియు మీరు ఇచ్చిన హామీలు మరి ముఖ్యంగా మీరు ఆమదాలవలస నడిబొడ్డున మీరు షుగర్ ఫ్యాక్టరీ ని తెరిపిస్తాను అని ఇచ్చిన హామీని ఎక్కడ నిలదీస్తారని హుటా హుటిన తెల్లవారి జామున 5 గంటలకు పోలీస్ లని పంపి అరెస్ట్ చేశారు. జగన్మోహన్ అరెస్ట్ లతో మీరు మమ్మల్ని అపగలరేమో గాని ప్రజల పవన్ రావాలి పాలన మారాలి అనే బలమైన స్వరాన్ని మీరు మార్చలేరని పేర్కొన్నారు. పాతపట్నం ఇం చార్జి గేదెల చైతన్య మాట్లాడుతూ వంశధార నిర్వా సితుల 2013 భూ పరిహార చట్టం ప్రకారం ఎం దుకు న్యాయం చేయలేదు అని ప్రశ్నించారు. టెక్క లి నియోజకవర్గ ఇంచార్జి కణితి కిరణ్ మాట్లా డుతూ గతంలో టెక్కలి నియోజకవర్గ పాదయాత్ర లో భాగంగా జగన్ హామీ ఇచ్చినట్టు 1108 జీఓ ఎందుకు రద్దు చేయలేదని ప్రశ్నించారు. రైతులు, గ్రామస్థులు, ఉద్యమ కారులు మీద పెట్టిన కేస్ లు ఎందుకు ఎత్తివేయలేదని ప్రశ్నించారు. ఉత్తరాంధ్ర సృజల స్రవంతి కోసం వచ్చే బడ్జెట్ లో ఎన్ని నిధు లు కేటాయిస్తున్నారో ఎందుకు చెప్పలేకపోయారని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యనిర్వహణ వైస్ ప్రెసిడెంట్ డా విశ్వక్షేన్ మాట్లాడుతూ జిల్లాలో కోడి రామ్మూర్తి స్టేడియంలో నిర్వహించిన అమ్మఒడి మూడవ విడత నిధుల విడుదల కార్యక్రమంలో ధర్మాన ప్రసాద రావు మరియు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పిల్లల కోసం నిర్వహించిన సభలో రాజకీయాలు ఏంటని మండిపడ్డారు. ఉద్దానం సమస్య బయటికి రావడానికి కారణం జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అని మరొక్కసారి గుర్తు చేశారు. అలాగే పాదయాత్ర సమయంలో ఎచ్చెర్ల నియోజకవర్గానికి చేసిన హామీలలో బుడగుట్ల పాలేం ఫిషింగ్ హార్బర్, స్థానికులకు ఉద్యోగాలు నెరవేర్చమని మరొకసారి గుర్తు చేశారు. ఈ కార్య క్రమంలో జనసైనికులు ఇతరులు పాల్గొన్నారు.

## వాల్మీకుల మేలుకొలుపు యాత్రకు మద్దతు



**గుంతకల్లు, (జనస్వరం) :** వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఆంధ్రప్రదేశ్ బోయ హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు క్రాంతి నాయుడు చేపట్టిన బైకు యాత్ర గుంతకల్లు పట్టణంకు చేరుకున్న సందర్భంగా జనసేన నాయకులు మద్దతు తెలపడం జరిగింది. వాల్మీకి బోయల హక్కుల సాధనకు మంత్రాలయం నుండి అమరావతికి చేపట్టిన వాల్మీకుల మేలుకొలుపు యాత్ర బుధవారం అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణానికి చేరుకుంది, ఈ సంద ర్భంగా పట్టణంలో ద్విచక్ర వాహన ర్యాలీ భారీగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో అనంతపురం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, రాప్తాడు ఇంచార్జ్ సాకే పవన్ కుమార్, జిల్లా కార్యదర్శి వాసగిరి మణికంఠ, రాపా ధనుంజయ్, సంయుక్త కార్యదర్శి అవుకు విజయ్, అరికెర జీవన్ కుమార్ గుంతకల్ మండల అధ్యక్షుడు కురువ పురుషోత్తం, విడపనకల్లు మండల అధ్యక్షుడు గోపాల్, గుంతకల్ నియోజకవర్గం సీనియర్ నాయకులు సుబ్బయ్య, బండి శేఖర్, బోయ లోకేష్, బోయ సురేష్, విజయ్ కుమార్, వాల్మీకి వీరేశ్, కసాపురం నంద, పసుపులేటి ఓబులేష్, మహేష్, మోహన్, దాదు, ఓబులేష్ కాంత తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రక్కులను అడ్డగింత



ఆత్మకూరు, (జనస్వరం) : సంగం మండలం దువ్వూరు గ్రామంలో అక్రమంగా తరలి స్తున్న ఇసుకను ఆత్మకూరు జనసేన నాయకులు అడ్డుకో వడం జరిగింది. ఈ సంద ర్భంగా నియోజకవర్గ ఇం చార్జ్ నలిశెట్టి శ్రీధర్ మాట్లా డుతూ వాల్టా నిబంధనలను తుంగలో తొక్కి నదీగర్భంలో యంత్ర పరికరాలను ఉపయో గిస్తూ అక్రమంగా ఇసుకను గత రెండు నెల లుగా తరలిస్తున్నారన్నారు. సుమా రు 45 టన్నుల భారీ వాహనాలతో ఇసుక ను తరలించడం కారణంగా దువ్వూ రు గ్రామంలో స్థానికంగా ఉన్న రోడ్లన్నీ పూర్తిగా గుంతలమయమై ప్రయాణా నికి దుర్భరంగా తయారయ్యాయి. ఈ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రోడ్లకు మరమ్మతులు చేయాలన్న అనే స్పృహనే మరిచిపోయారు. దీనికి తోడు అంతం తమాత్రంగా ఉన్న ఈ రోడ్లపై భారీ వాహనాల రాకపోకల కారణంగా రోడ్లన్నీ పూర్తిగా ఛిద్రమైనాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఇతర రెవెన్యూ సిబ్బంది, మైనింగ్ అధికారులు ఈ విషయంపై స్పందించి వెంటనే ఈ ఇసుక అక్రమ తరలింపును ఆపాలని జనసేనపార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు నియోజవర్గ జనసేనపార్టీ ఉపాధ్యక్షులు దాడి భాను కిరణ్, బీజేపి సంఘం మండల నాయకులు కొండారెడ్డి, తిరుమలేష్, సతీష్, పార్వతీష్, కోళ్ల సాయి, శ్రీహరి, సుధాకర్, ప్రవీణ్, శ్రీకాంత్, భాను తదితరులు పాల్గొన్నారు.

## కదిరిలో కౌలు రైతు భరోసా యాత్ర పోస్టర్స్ విడుదల



**కదిరి (జనస్వరం) :** కదిరి నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో జనసేన కౌలు రైతు భరో సా యాత్ర పోస్టర్స్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యులు కూటాల లక్ష్మన్న మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్రవ్యాప్తంగా 3000 మందికి పైగా ఆత్మ హత్య చేసుకున్నటువంటి కౌలు రైతుల కుటుంబాలకి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తు న్నారన్నారు. రైతులు, నిరుద్యోగులు రాష్ట్ర ప్రజలు పడు తున్న ఇబ్బందులపై పోరాటం చేస్తుంటే ప్రజల్లో పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేని ఈ ప్రభుత్వం పవన్ కళ్యాణ్‌ని దత్తపుత్రుడు అంటూ, సహాయం పొందుతున్న వారిని రైతులే కాదంటూ విమర్శ చేస్తున్నారు. మూడు సంవత్సరాల కాలంలో ఈ వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల్లో కూరుకు పోయేలా చేసింది. వీరా పవన్ కళ్యాణ్‌ని విమర్శించేది అని మండిపడ్డారు. వైసీపీ నాయకుడు జగన్ రెడ్డికి ఆత్మహత్య చేసుకున్న వారు రైతులు కాదని నిరూపించే దమ్ముందా అని నిలదీశారు? మిమ్మల్ని సీబీఐ దత్త పుత్రుడు అని నిరూపించే ధైర్యం మా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌కి ఉంద న్నారు. ప్రజా సమస్యల పైన దృష్టి పెట్టాల్సిన ఈ ప్రభు త్వం రాష్ట్రంలో ఎక్కడ చూసినా రహదారులు మొత్తం గుంతలమయం అయ్యాయి. ఇంతవరకు నిరుద్యోగు లకు జాబ్ క్యాలెండర్ పేరుతో ఉద్యోగాలకు నోటిఫికే షన్ ఇవ్వకుండా నిరుద్యోగ సమస్యను పెంచుతోంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రైతులకు ప్రతి ఏటా 15000 రూపాయలు ఇస్తానన్న ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఇప్పు డు మాట మార్చి కేవలం 13500 రూపాయలు మాత్ర మే. అందులోనూ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న రూ.6000 లతో కలిపి కేవలం రైతుల ఖాతాల్లో రూ.13500లు మాత్రమే జమ చేస్తోంది. చెత్తపై పన్ను, ఇంటిపై వేస్తూ పేద మధ్య తరగతి ప్రజలపై అధిక ధరల పేరుతో భారం మోపుతోంది. ఈ ప్రభుత్వ నిరంకుశ పాలన వల్ల ప్రజలు విసుగుచెంది జన సేన పార్టీపై వస్తున్న ఆదరణ ను ఓర్వలేకే ఈ ఫ్రస్ట్రేషన్ ముఖ్యమంత్రి తన స్థాయిని మరిచి నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు మీకు తగిన రీతిలో బుద్ధి చెప్పడం కోసం మీ అధికార గర్వాన్ని దించడం కోసం సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులు పాల్గొన్నారు.

## క్రియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణీ

**రైల్వేకోడూరు, (జనస్వరం) :** ఓబుల వారిపల్లె మండలం శివ శంకర పురం గ్రామంలో జనసైనికులకు క్రియాశీలక కిట్లు పంపిణీ చేశారు. జనసేన పార్టీ నాయకులు గంధం శెట్టి దినకర్ బాబు మాట్లాడుతూ దసరా నుండి జనసైన్యం రాష్ట్ర భవిష్యత్తును నిర్దేశించేందుకు యజ్ఞం చేయబోతోందన్నారు. ఇందులో జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జనసైన్యం సేనాధిపతి, ప్రజలకు సేవాధిపతి. పవన్ దెబ్బకు నీరు నిప్పు ఆవిరి మేఘంగా మారి వర్షించి, భువిని సస్యశ్యామలం చేస్తున్నట్లు పవన్ యజ్ఞం దెబ్బకు దుష్టశిక్షణ, శిష్టరక్షణ జరిగి దుష్ట నాయకుల అబద్ధాలు, అవినీతి ప్రజల ముందు తేట తెల్లం అవుతాయని తెలి పారు. అందుకు అధోగతిలో ఉన్న రాష్ట్రా న్ని ప్రజలను ఉద్ధరించడానికి జనసైన్యా నికి అధికారం కావాలన్నారు. అధికారం సాధించాలంటే మనకు ఓట్లు కావాలని దాదాపు 80 శాతం పైన ఓట్లు లక్ష్యంగా ప్రతి జనసైనికుడు పనిచేయాలన్నారు. అంతటి గొప్ప లక్ష్యాన్ని మనం సాధించా లంటే జనసైన్యం అనగా క్రియాశీలక కార్యకర్తల సంఖ్యను పెంచాల్సిన అవస రం ఉందన్నారు. జనసేన యజ్ఞం ప్రజల కోసమే అన్న విషయం ప్రజల్లోకి తీసు కెళ్లాలన్నారు. అందుకు రైల్వేకోడూరు నియోజకవర్గ వ్యాప్తంగా కనీసం వంద కోట్లకు ఒక క్రియాశీలక కార్యకర్త చొప్పు న నియోజకవర్గ వ్యాప్తంగా పెంచాల్సిన ఆవశ్యకత గురించి తెలుసుకోవాల న్నారు. ఇప్పుడు ఉన్న ప్రతి జనసైనికుడు తమ వంతు బాధ్యతగా 100 ఓట్లకు ఒక ప్రభావవంతమైన వ్యక్తిని క్రియాశీల కార్యకర్తగా మార్చాలన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మీద ఉన్న నమ్మకాన్ని ఓట్లుగా మలుచుకోవాల న్నారు. గర్జన శబ్దం పెంచితే సరి పోదు. గర్జించే గొంతుకల సంఖ్య పెంచాల న్నారు. ఇందుకు ప్రతి జనసైనికుడు, వీరమహిళలు, నాయకులు అందరూ సిద్ధమవాలని కోరారు. మాదం సుబ్ర మణ్యం, కిషోర్, సుబ్బయ్య, రెడ్డి మణి, శివ శంకరాపురం పాల్గొన్నారు.

## అవాస్తవాలు చెబుతున్న సీఎం జగన్ రెడ్డి

**లాయర్ జయరాం రెడ్డి**



**అనంతపురం (జనస్వరం) :** సీఎం స్థాయిలో జగన్ రెడ్డి అవాస్తవాలు మాట్లాడుతున్నారు. అమ్మ ఒడి లబ్ధిపై కాకి లెక్కలు చెబుతున్నారని జనసేన జిల్లా ఉపాధ్యక్షులు లాయ ర్ జయరామిరెడ్డి ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ సీఎం ఒక ప్రభుత్వ బహిరంగ సభలో స్కూలు పిల్లల ముందర నా వెంట్రుకలు ఎవరు పీకలేరు పరుష ప్రసంగాలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. సెలవులలో ఉన్న పిల్లలకు స్కూల్ డ్రెస్సులు వేసి బలవంతంగా బహి రంగ సభకు పిలిపించి వారి ముందు రాజకీయ ఉపన్యాసాలు, ప్రతిపక్ష నాయకులు విమర్శించడం సీఎం జగన్ నీచ సంస్కృతికి నిదర్శ నమన్నారు. సీఎం జగన్ రెడ్డి తన ప్రసంగంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభు త్వ ప్రైవేటు స్కూళ్లలో 72 లక్షల 46 వేల మంది ఉన్నారని చెప్పారు. మహా అయితే ఇంటర్మీడిట్ పిల్లలు రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల మంది ఉంటారు. తను మాత్రం 82,81,502 మంది పిల్ల లకు పథకాన్ని బటన్ నొక్కి అంద జేసిన అంటున్నారు. అంటే మొత్తం మీరు రాష్ట్రం లో ఒకటవ తరగతి నుండి ఇంటర్మీ డియట్ వరకు చదువుతున్న పిల్లల నరికీ డబ్బు లు ఇచ్చారా మీరు చెప్పే లెక్కల ప్రకారంగా.. రాష్ట్ర వ్యాప్తంగా ఒకటి నుంచి ఇంటర్ వరకు చదు వుతున్న పిల్లలు కేవలం కోటి మం ది లోపలే ఉన్నారు.. ఇందులో సగం మందికి పైగా మీరు డబ్బులు ఇవ్వట్లేదు. 82 లక్షల మందికి ఇచ్చామని కాకి లెక్కలు దొంగ లెక్క లు చెప్పి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని స్పష్టంగా అర్థమైంద న్నారు. పేరుకేమో 15000 ఇస్తా మని అందులో 2000 కోత విధిస్తు న్నారు. మీరు ఇస్తున్న 15,000 డబ్బు రాష్ట్ర ప్రభుత్వం వాటా ఎంత కేంద్ర ప్రభుత్వం వాటా ఎంత సర్వ శిక్ష అభియాన్ నుంచి రాష్ట్రా నికి అందుతున్న నిధులు బహిర్గత పర చగలరా.. పిల్లల ముందు నా వెం ట్రుకలు ఎవరూ పీకలేరు అనడం నీచమైన చర్య అని జిల్లా ఉపాధ్య క్షులు జయరామిరెడ్డి దుయ్యబట్టారు.

# బర్మాషెల్ గుంట ప్రాంత ప్రజలకు అండగా జనసేన

- ఒక్క రూపాయి కూడా కట్టకుండా 9 అంకణాల్లో ఇళ్ళు కట్టిస్తామని చెప్పి ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ మోసం చేశాడు
- ఇప్పుడు 6 అంకణాల స్థలాలేవో కూడా చూపట్లేదు
- ఒక్కో స్థలంలో ఇంటికి లక్ష రూపాయలు కట్టాలని ఇప్పుడు తలా 35వేల రూపాయలు కడితే చూపుతామంటున్నారు
- స్థలాలు చూపకుండా ఉన్నఫళాన ఇళ్ళు లేపేస్తామంటే మేమెక్కడికి పోవాలి
- పవనన్న ప్రజాబాటలో జనసేన పార్టీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి వద్ద ఆవేదన చెందిన బాధితులు
- అండగా నిలుస్తామని, ప్రభుత్వ స్థలాలు, ఇళ్ళు ఇవ్వకుండా ఒక్క ఇంటిని తొలగించినా ఊరుకోమని ప్రజలకు భరోసాగా నిలిచిన కేతంరెడ్డి

**నెల్లూరు సిటీ, (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 46వ రోజున బర్మాషెల్ గుంట ప్రాంతం, శెట్టిగుంట రోడ్డు వద్ద జరిగింది. గత 60 ఏళ్ళకు పైగా నివసిస్తున్న తమ ఇళ్ళను తొలగించే ప్రయత్నాలు జరుగుతుండడంతో ఈ ప్రాంత ప్రజల్లో ఆందోళన నెలకొని ఉంది. వారంతా కేతంరెడ్డి వినోద్ రెడ్డి వద్దకు చేరి వారి సమస్యలను ఏకరువు పెట్టారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి వద్ద బాధితులు వాపోతూ గడచిన ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ రైల్వే స్థలంలో నివసిస్తున్న సుమారు 400 కుటుంబాలకు వైసీపీ ప్రభుత్వం వస్తే ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా 9 అంకణాల స్థలాల్లో ఇళ్ళు కట్టిస్తామని చెప్పినట్టు గుర్తుచేశారు. వైసీపీ ప్రభు



త్వం వచ్చి మోడళ్ళు దాటినా తమకు కనీస న్యాయం కూడా చేయకుండా ముఖం చాటేసి ఎమ్మెల్యే అనిల్ మోసం చేశాడని బాధితులు తెలిపారు. ఒకసారి టిడ్కో ఇళ్ళంటారు, మరొకసారి 6 అంకణాల స్థలాలు అంటారు తప్పించి తమకు న్యాయం చేయట్లేదని వాపోయారు. 6 అంకణాల స్థలాలు చూపెడితే తామే గుడిసెలు వేసుకుంటాం అని చెప్తుంటే ప్రభుత్వం అందుకు ఒప్పుకోవట్లేదన్నారు. ఒక్కో స్థలంలో ఇంటికి తలా లక్ష రూపాయలు కట్టాలని, ప్రస్తుతం 35వేల రూపాయలు కడితే నిర్మాణాలు ప్రారంభం అవుతాయని చెప్తున్నారని, అంత డబ్బుని నిరుపేదలం తీసుకురావాలని ప్రశ్నించారు. కొంతమంది ఇప్పటికే 15వేల నుండి 20వేల రూపాయల వరకు కట్టినా కూడా వారికి కూడా స్థలాలు చూపెట్టలేదని ఆవేదన చెందారు. స్థలాలు చూపెట్టకుండా ఉన్నఫళాన తమ ఇళ్ళు లేవదీస్తే తామంతా ఎక్కడికి వెళ్ళాలని వాపోయారు. తమ ఇళ్ళకు కరెంట్ తొలగించారని, నీటి కుళాయిలు తొలగించారని, ఎండకు ఎండి వానకు తడుస్తూ, దోమలు, దుర్గంధం నడుమ నరకం అనుభవిస్తున్నట్లు వివరించారు. ఇందుకా ఒక్క అవకాశం ఇద్దామని జగన్ ని గెలిపించామని వారు ఆవేదన చెందారు. ప్రజలందరి బాధలను, సమస్యలను సావధానంగా విన్న కేతంరెడ్డి వినోద్ రెడ్డి బర్మాషెల్ గుంట ప్రాంత ప్రజలకు జనసేన పార్టీ తరపున అండగా నిలుస్తామన్నారు. ఇప్పటికే నిర్మాణమై ఉన్న టిడ్కో ఇళ్ళను వీరికి కేటాయించి తక్షణం ఈ 400 కుటుంబాలను తరలించాలని, టిడ్కో ఇళ్ళు ఇవ్వడానికి సాంకేతిక సమస్యలు ఏమైనా ఉంటే తెలిపి, కనీసం 6 అంకణాల స్థలాలను అయినా తక్షణం కేటాయించాలని డిమాండ్ చేసారు. పేదలు అప్పోసొప్పో చేసైనా కనీసం గుడిసెలు వేసుకుని బ్రతుకుతారని, ఎటువంటి ఆధారం చూపకుండా ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు. పేదలకు ప్రత్యామ్నాయం చూపకుండా ఇళ్ళను తొలగిస్తే జనసేన పార్టీ తరఫున పెద్ద ఎత్తున నిరసనలకు పిలుపిచ్చి ప్రజలకు అండగా నిలిచి పోరాడతామని కేతంరెడ్డి వినోద్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంచినీటి బోర్లు ఏర్పాటు

### రాజోలు వైస్ ఎంపీపీ ఆనందరాజు



**రాజోలు, (జనస్వరం) :** రాజోలు మండల పరిధిలోని చింతలపల్లి గ్రామ పరిధిలో పిప్పళ్ళ వారి మెరకలో మంచినీటి కొరతను తీర్చేందుకు గాను నూతనంగా మంచినీటి బోరులను(హ్యాండ్ పైపులు) స్థానిక ప్రజల ప్రోత్సాహంతో మండల ప్రజా పరిషత్ నిధులతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సంపూర్ణ సహకారం అందించిన స్థానిక వైస్ ఎంపీపీ ఇంటిపల్లి ఆనందరాజు కృషికి స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ప్రజలకు వైస్ ఎంపీపీ ఆనంద రాజు అభినందన వ్యక్తం చేస్తూ రానున్న రోజుల్లో పలు సమస్యల పరిష్కారానికి తనవంతు కృషిని ఎల్లవేళలా అందిస్తానని వైస్ ఎంపీపీ ఇంటిపల్లి ఆనందరాజు కృతజ్ఞతలు తెలియజేశారు.

## జనవాణి జనసేన భరోసా కోసం "ఛలో విజయవాడ"



**బాపట్ల, (జనస్వరం) :** బాపట్ల జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు మాట్లాడుతూ మన జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదివారం విజయవాడ బందర్ రోడ్డు మాకినేని బసవపున్నయ్య ఆడిటోరియంలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు జనవాణి జనసేన భరోసా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలో ఉన్న దివ్యాంగుల సంఘాల నాయకులకు, దివ్యాంగుల అన్నదమ్ములకు, అక్కాచెల్లెళ్లను, పెద్దవారికి అందరూ కూడా మన సమస్యలను వినతిపత్రం రూపంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌కి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంది వెంకటరెడ్డి, గంట నాగమల్లేశ్వర రావు, దేవిరెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్లపై విద్యుత్ లైన్లను మార్చాలి

### జనసేన నాయకులు గర్భాన సత్తిబాబు

**పాలకొండ, (జనస్వరం) :** పాలకొండ నియోజకవర్గం లుంబూరు గ్రామం బీసీ కాలనీలో ఇళ్లపై విద్యుత్ ప్రవాహం అయ్యే విద్యుత్ లైన్లు ఉండడం వలన స్థానిక ప్రజలు భయభ్రాంతులకు గురై ఈ సమస్య పరిష్కారం కొరకు పాలకొండ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు గర్భన సత్తిబాబు దృష్టికి తీసుకురావడం జరిగింది. ఆయన తక్షణమే స్పందించి ఆ గ్రామానికి వెళ్లి అక్కడ సమస్యలు తెలుసుకుని ఆ సమస్య పరిష్కారం కొరకు పాలకొండ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ డి.ఈ.ఈ. మోహన్ చంద్రశేఖర్ కి లుంబూరు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. దీనికి డి.ఈ.ఈ సానుకూలంగా స్పందిస్తూ సమస్యలు పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాలకొండ నియోజకవర్గ నాయకులు గర్భన సత్తిబాబు, పాలకొండ పట్టణ నాయకులు గొర్రెల. మన్మధరావు, అనిల్,సాయి, సీతంపేట శ్రీకాంత్, యోగి, వీరఘట్టం మండల నాయుకులు జనసేన జానీ, వెంకటరమణ, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



## జనసైనికుడి కుటుంబానికి పరామర్శ

**దెందులూరు (జనస్వరం) :** నియోజకవర్గం, తాళ్ళ గోకవరం జనసైనికుడు రుద్రపోని వెంకన్నబాబు తల్లిదండ్రులు సత్యనారాయణ, సత్యవతి గతవారం రోడ్డు ప్రమాదానికి గురయ్యారని తెలిసి కొఠారు ఆదిశేషు ఆసుపత్రికి వెళ్ళి పరామర్శించి కొంత ఆర్థిక సాయం అందజేశారు. బుధవారం సత్యవతి ఆసుపత్రి నుండి ఇంటికి వచ్చారని తెలిసి రాష్ట్ర కార్యదర్శి ఘంటసాల వెంకటలక్ష్మీ, కొఠారు ఆదిశేషు, జనసేన నాయకులు, జనసైనికులతో కలిసి వెళ్ళి వారిని పరామర్శించారు, వెంకటలక్ష్మీ మాట్లాడుతూ జనసేన పార్టీ తరుపున ప్రతీ జనసైనికునికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని చెప్పారు. కొఠారు ఆదిశేషు మాట్లాడుతూ ఏ ప్రమాదం జరిగిన జనసేన పార్టీ ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శకు రాష్ట్ర మత్స్యకార విభాగ వైస్ ఛైర్మన్ మోరు నాగరాజు, దెందులూరు నియోజకవర్గ ఐ.టి విభాగ కో-ఆర్డినేటర్ ఏనుగు రామకృష్ణ, దెందులూరు నియోజకవర్గ జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రేమ్ కుమార్, పెద్దిశెట్టి నాని, మట్టా రంగబాబు, తిరుపతి వాసు, పరసా వెంకట ధర్మ తేజ, పూజారి సీతారాం, నిమ్మన రవికుమార్, కోలా నాగు, తోలం రమేష్, కోలా సాంబ జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.



## జనసేవకుడు ఆర్కేకి ఘన సన్మానం



**గుడివాడ, (జనస్వరం) :** ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ గుడివాడ వ్యవస్థాపక అధ్యక్షులు లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు లలిత దంపతుల 34వ వివాహవార్షిక దినోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మానవ సేవే మాధవసేవ అనే దృక్పథంతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న జనసేన ఆర్కేకి ఘనంగా సన్మానించి తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రూ.5000, గౌరవ అధ్య క్షులు రూ.1000 లతో కలపి రూ. 6000 విరాళంగా ఇవ్వడం అయినది. తమ క్లబ్ తరఫున అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ ఆర్కే బృందం మరిన్ని సేవా కార్యక్రమాలు సమాజ శ్రేయస్సు దృష్ట్యా అందజేస్తున్నందుకు పార్టీలకు అతీతంగా సేవా దృక్పథంతో ఈ సన్మానం, విరాళం అందజేసినట్లు క్లబ్ ఫౌండర్ లోయ ఈశ్వర వెంకటేశ్వరావు తెలియజేశారు. నేను చేస్తున్న సేవా కార్యక్రమాలకు మెచ్చి నాకు సన్మానం చేసిన ఒక తండ్రిగా వెన్నంటి ఉండి ప్రొత్సహిస్తున్న ఈశ్వర వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ నాయకులకు ఆర్కే కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఈ సమాజ సేవ చేయడానికి కారణం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో గుడివాడ పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ గౌరవాధ్యక్షులు పర్వతనేని చంద్రశేఖర రావు, క్లబ్ కార్యదర్శి అర్జా ప్రసాదు, క్లబ్ కోశాధికారి చింతా దుర్గా రామకృష్ణ, ట్రస్టు కార్యదర్శి లింగం చిట్టిబాబు, గాదం శెట్టి బసవేశ్వర రావు, మున్నలూరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అవుకులో "మన ఊరు - మన బడి"

**అవుకు, (జనస్వరం) :** అవుకు మండలంలో ఈరోజు జనసేన పార్టీ నాయకులు అజిత్ రెడ్డి, జనార్ధన్ ఆధ్వర్యంలో విద్య మా హక్కు - అందరూ చదవాలి అందరూ ఎదగాలి నినాదంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న పిల్లలు స్కూల్ కు వెళ్లకుండా మానేసిన కుటుంబాల దగ్గరకు వెళ్లి చదువుకుంటే వారి భవిష్యత్తు ఎలా ఉంటుందో తెలియజేశారు. అలాగే పట్టణంలోని ప్రధాన కూడళ్ల వద్ద విద్యా ప్రాధాన్యత గురించి నినాదాలు చేశారు. అవుకు మండలంలోని విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారం దిశగా కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింహాద్రి, ఓబులేసు, మనోహర్, వంశీ, రమణ, రత్నాకర్, మాధవ్, మల్లికార్జున తదితర జనసైనికులు పాల్గొన్నారు.



# కౌసల్య అనే విద్యార్థినికి అండగా నిలిచిన జనసేన నాయకులు యుగంధర్ పొన్న



**గంగాధర నెల్లూరు, (జనస్వరం) :** ఎస్ఆర్ పురం మండలం, చిన్న తయ్యూరు గ్రామంలో అంజలి భాస్కర్ కుమార్తె కౌసల్యకు గంగాధర నెల్లూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఇంచార్జి డాక్టర్ యుగంధర్ పొన్న ఇరవై రెండు వేల రూపాయలు ఇచ్చారు. కౌసల్య ఎస్ఆర్ఎస్. ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల నందు ఎంఎస్సీ మ్యాథమెటిక్స్ చదువుతూ నాలుగవ సెమిస్టర్ ఎగ్జామ్ రాయక, కాలేజీ ఫీజులు కట్టలేని పరిస్థితిలో, జనసేన అండగా నిలబడి, తాను ఎక్కడ కూడా చదువులో వైఫల్యం చెంది కూడదని ఉద్దేశంతో ఆదుకోవడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. తన కాళ్లమీద తాను నిలబడే వరకు జనసేన పార్టీ వారి కుటుంబానికి అండదండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వైసిపి ప్రభుత్వంలో స్కాలర్షిప్పులు లేక ఉన్నత చదువులు చదువుతున్న విద్యార్థులకు ఇబ్బంది కలుగుతోందన్నారు. కార్పొరేషన్ లేక షెడ్యూల్డ్ కులాల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. 75 సంవత్సరాల కాలంలో లక్షాధికారులు కావాల్సిన షెడ్యూల్డ్ కులస్తులు ఇంకా అణగదొక్కబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. జనసేన పార్టీ సేవకే కానీ సంపాదన కాదని తెలిపారు. పేదల పక్షపాతి పవన్ కళ్యాణ్ మాత్రమేనని తెలియజేసారు. త్వరలో ప్రజా సమస్యలపై పగడ్బందీ పోరాటం మండలాల వారీగా జరుగుతుందని తెలియజేశారు. ప్రతి మండలంలో పవన్ కళ్యాణ్ పర్యటన ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ భవిష్యత్తు ప్రణాళికలో భాగంగా జనవాణి ఏర్పాటు చేశారని, ఈ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ పురం మండల అధ్యక్షులు చిరంజీవి, ఉపాధ్యక్షులు చార్లెస్, ప్రధాన కార్యదర్శి బాలరాజు, మండల ఐటీ కో ఆర్డినేటర్ మురుగేశన్, కార్వేటినగరం మండల అధ్యక్షులు శోభన్ బాబు, ప్రధాన కార్యదర్శులు వెంకటేష్, నరసింహులు, జనసైనికులు పాల్గొన్నారు.

# పటిష్ట బందోబస్తు కల్పించండి

**విజయవాడ, (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేపట్టిన జనవాణి జనసేన భరోసా కార్యక్రమానికి తగినంత సెక్యూరిటీ కల్పించాలని విజయవాడ నగర పోలీస్ కమిషనర్ కాంతిరాణా టాటాను విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ మర్యదపూర్వకంగా విన్నవించారు. ఈ కార్యక్రమం ఆదివారం ఉదయం 10.00 గంటలు నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరకు మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం బందర్ రోడ్డు లో జరుగుతుందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం బాధిత పక్షాల నుండి పవన్ కళ్యాణ్ స్వయంగా వినతిపత్రాలు స్వీకరిస్తారని తెలియజేశారు. కావున సమస్యలపై ప్రజలు, ప్రజా సంఘాలు మరియు వివిధ వర్గాల చెందినవారు పవన్ కళ్యాణ్‌ని కలిసి వినతి పత్రం అందజేసిన యెడల వారి సమస్యల పరిష్కారం కోసం పార్టీ కృషి చేస్తుందని తెలియజేశారు. విజయవాడ కమిషనర్‌ని కలిసిన వారిలో రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు, నాయకులు బొలిశెట్టి వంశీకృష్ణ ఉన్నారు.



# చనిపోయిన జనసైనికుడి కుటుంబానికి అండగా కృష్ణా జిల్లా జనసేన నాయకులు



**తిరువూరు, (జనస్వరం) :** మండలంలోని ఎర్రమ్మాడు గ్రామ జనసైనికుడు కోటపాటి భోజ మరణ వార్త విన్న వేంటనే వారి కుటుంబాన్ని పరామర్శించిన తిరువూరు నియోజకవర్గం నాయకులు, ఈ విషయంపై జిల్లా ఉపాధ్యక్షులు బోలియశేట్టి శ్రీ కాంత్ కి తేలియజేయగా వారు వెనువేంటనే వారి కుటుంబానికి అండగా ఉంటామని, ఆ విషయాన్ని జిల్లా అధ్యక్షు లకు తెలియజేశారు. ఆ మాట ప్రకారం తమ వంతుగా జిల్లా అధ్యక్షులు బండ్రేడి రామకృష్ణ (రూ.5000) జిల్లా ఉపాధ్యక్షులు బోలియశేట్టి శ్రీకాంత్ (రూ.5500)అర్థిక తోడ్పాటుతో పాటుగా తిరువూరు నియోజకవర్గంలో నాలుగు మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తమ వంతుగా ఈ సాయంలో, దాతృత్వంతో తొటి జనసైనీకుడి కుటుంబానీకి జిల్లా ఉపాధ్యక్షులు బోలియశేట్టి శ్రీకాంత్ చేతల మీదుగా 22,000 వేల రూపాయలు ఇచ్చి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఈ కార్యక్రమం జిల్లా అధ్యక్షులు బండ్రేడి రామకృష్ణ సూచనల ప్రకారం జిల్లా ఉపాధ్యక్షులు బోలియశేట్టి శ్రీ కాంత్ అధ్యక్షతన, జిల్లా కార్యవర్గం సభ్యులు మనుబోలు శ్రీనివాస రావు, తిరువూరు నియోజకవర్గం నాలుగు మండలాల అధ్యక్షులు, గంపలగూడెం మండలం చింతలపాట్టి వేంకట కృష్ణ, తిరువూరు మండలం అధ్యక్షులు పర్సా పుల్లరావు, ఏ.కొండూరు మండలం అధ్యక్షులు లాకవాతు విజయ్, విస్సన్నపేట మండలం అధ్యక్షులు యాసిన్, వుయ్యూరు జయప్రకాశ్, పగడాల లక్ష్మణరావు, వట్టి కుంట్ల క్రిష్ణ, పసుపు లేటి రవీంద్ర, చిలకా వినోద్, పసుపు లేటి సతీష్, సాయి, ఎస్సయ్యా, తోట హరీష్, కార్యకర్తలు, జనసైన్యం పాల్గొన్ని మరణించిన జనసైనికుడికి అండగా నిలిచి ఘననివాళులు తేలియజేయడం జరిగింది.

# గిరిజన గ్రామాల్లో పర్యటించిన జనసేన నాయకులు మత్స పుండరీకం



**పాలకొండ, (జనస్వరం) :** పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గం వీరఘట్టం మండలం కుంబిడి గ్రామంలో గిరిసేన-జనసేన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మత్స.పుండరీకం మాట్లాడుతూ జనసేన- జనవాణి, రైతు భరోసా యాత్ర జనసేన పార్టీ మేనిఫెస్టో క్రియాశీలక సభ్యత్వం గురించి మహిళలకు, యువతకు, పెద్దలకు వివరించారు. గిరిజన - జనసేన కార్యక్రమంలో ద్వారా ప్రజ దగ్గరకు వెళ్ళి గ్రామంలోని ప్రధాన సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ చేపట్టిన జనసేన - జనవాణి ద్వారా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెల్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. మీ గ్రామ పంచాయతీ నుండి పవన్ కళ్యాణ్ కి సమస్యలతో కూడిన వినతిపత్రం ఇచ్చేందుకు ఒకరు రావాలని మత్స.పుండరీకం కోరారు. కుంబిడి గ్రామ ప్రజలకు జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చేపట్టిన రైతు భరోసా యాత్ర గురించి వివరిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో 3000 మంది కౌలు రైతులు చనిపోయారని, వాళ్ల కుటుంబాలను నేరుగా పరామర్శించి ఒక్కో కుటుంబానికి లక్ష రూపాయలు అందిస్తున్నారు. ఇప్పటికి నాలుగు జిల్లాలో పూర్తి చేసారన్నారు, ఇటువంటి నాయకుడిని ముఖ్యమంత్రిగా ఎన్ను కోవాల్సిన అవసరం ఉందని మత్స.పుండరీకం కోరారు. జనసేన పార్టీ గురించి, చేపట్టిన సేవా కార్యక్రమాల గురించి వివరించి ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే వృద్దులతో మాట్లాడుతూ సామాన్య ప్రజలకు న్యాయం జరగాలంటే, పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలన్నారు. గిరిజన - జనసేన కార్యక్రమం ద్వారా కుంబిడి గ్రామ ప్రజల కొండల్లో జీవిస్తున్న మాకు మా ఊరి సమస్యలు గురించి తెలుసుకోడానికి వచ్చిన ఏకైక పార్టీ జనసేన పార్టీ అని మత్స. పుండరీకంతో అన్నారు. గ్రామ ప్రజలలో జనసేన పార్టీ పట్ల అపూర్వమైన ఆదరణ ఉందని మత్స పుండరీకం అన్నారు.

ఈ కార్యక్ర మంలో కుంబిడి గ్రామ జనసైనికులు వినోద్, నవనీత్, రమేష్, బి. పి. నాయుడు, కంటు రాంబాబు, అన్ను రామకృష్ణ, వావిలిపల్లి నాగభూషన్ తదితరులు పాల్గొన్నారు.

(మొదటిపేజీ తరువాయి)

# ఆటో ప్రమాదం - బాధితులని పరామర్శ

మృతి చెందిన కుటుంబాలకు వెంటనే 50 లక్షలు ఎక్స్గ్రేషియా ప్రకటించి క్షతగాత్రులకు 10 లక్షల రూపాయలను ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. అలాగే రాష్ట్ర కార్యనిర్వాహక ప్రధాన కార్యదర్శి భవాని రవి కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి, అంకె ఈశ్వరయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీపీఎస్ రద్దు చేసి ప్రభుత్వ శాఖల్లో ఉన్న ప్రతి ఉద్యోగాన్ని భర్తీ చేస్తాం

మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న సీఎం జగన్ మోహన్ రెడ్డి తన పాదయాత్రలో ప్రతి చోట యువతను ఉద్దేశించి ప్రసంగిస్తూ తాము అధికారంలోకి వస్తే ప్రతి ఏడాది జనవరిలో జాబ్ క్యాలండర్ విడుదల చేసి ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న నాలుగున్నర లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీలు ఇచ్చి నేడు మడమ తిప్పారని విమర్శించారు. సచివాలయ ఉద్యోగులు, వాలంటర్ల నియామకం చేపట్టారని, ఆ నియామకాలు చేపట్టే సమయంలో నాలుగున్నర లక్షల ఉద్యోగాల గురించి త్వరలో జాబ్ క్యాలండర్ వేస్తామని తెల్పితే యువత ఇప్పటికి కూడా కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ ప్రభుత్వం నియామకం చేసిన గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు కూడా నేడు చాలీచాలని జీతాలతో బ్రతకాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గతేడాది జూన్ లో ఆరు లక్షల ఉద్యోగాలు అంటూ ఒక నకిలీ జాబ్ క్యాలండర్ విడుదల చేసారని, ఆ క్యాలండర్ లో ఏ ఒక్కటి కూడా నెరవేరలేదు అని దుయ్యబట్టారు. ఈ పరిస్థితుల్లో మార్పు రావాలంటే ప్రజలందరూ పవన్ కళ్యాణ్ ని ఆశీర్వదించి ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. జనసేన పార్టీ షణ్ముఖ వ్యూహంలోని ప్రణాళిక ప్రకారం పవనన్న ప్రభుత్వంలో ప్రతి ఏటా ఏపీపీఎస్సీ ద్వారా 25 వేల ఉద్యోగాల భర్తీ చేపడతామన్నారు. ఖాళీగా ఉన్న 6500 పోలీసు ఉద్యోగాలను భర్తీ చేస్తామని తెలిపారు. ప్రైవేట్ రంగానికి కూడా ప్రోత్సాహకాలు అందించి 5 లక్షల ఉద్యోగాల కల్పన చేస్తామన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించేందుకు పవన్ కళ్యాణ్ నిబద్ధతతో ఉన్నారని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చట్టసభల్లో మహిళలతోనే సాధికారత సాధ్యమవుతుంది

వీరమహిళ అనే పేరుతో గౌరవించుకునే సంస్కృతి ఉంది. మనకు ఎన్ని కష్టాలు, ఎన్ని ఇబ్బందులు ఉన్నా అమ్మ మొహం చూడగానే అన్నీ మరచి పోతాం, మనకు, తోబుట్టువులు లాంటి మహిళలు ఓదార్పు ఇస్తారు. అమరావతి ఉద్యమంలో కీలక భుమిక పోషించిన గౌరవం మహిళలకు దక్కుతుంది. మహిళల వస్త్రధారణ మీద కామెంట్ చేయడం చాలా మందికి ఫ్యాషన్ అయింది. చూస్ కళ్ళను బట్టి ఆలోచన ఉంటుంది. మహిళలకు గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరికీ ఉన్నద"ని స్పష్టం చేశారు. పార్టీ అధ్యకుల వారి రాజకీయ కార్యదర్శి పి.హరిప్రసాద్ ఈ కార్యక్రమానికి స్వాగతం పలికారు. పార్టీ కోశాధికారి ఎ.వి. రత్నం పాల్గొన్నారు. పార్టీ అధికార ప్రతినిధి త్రినాద్, తూర్పు గోదావరి జిల్లా అధ్యకుడు కందుల దుర్గేశ, సీనియర్ జర్నలిస్ట్ శ్యాం సుందర్, విజయవాడ నగర అధ్యక్షుడు పోతిన వెంకట మహేష్, పార్టీ లీగల్ సెల్ ఛైర్మన్ ఇవన సాంబశివ ప్రతాప్, పార్టీ అధికార ప్రతినిధి కోటంరాజు కరత్ కుమార్, వివిధ అంశాలపై వీర మహిళలకు అవగాహన కల్పించారు.

# పల్లె పల్లెకు జనసేన

**గజపతినగరం, (జనస్వరం) :** పల్లె పల్లెకు జనసేన కార్యక్రమంలో భాగంగా గజపతినగరం నియోజకవర్గ నాయకులు మర్రపు సురేష్ బోడసింగపేటలో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేపు పవన్ కళ్యాణ్ అధికారం చేపట్టాక ఆయన ప్రజా సంక్షేమ పాలన ఏవిధంగా ఉంటుందో ప్రజలకు వివరించారు. అలాగే వైసీపీ చేస్తున్నటువంటి వ్యతిరేక పాలన గురించి ప్రజలకి వివరించి ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా నాయకులు మిడతాన రవికుమార్ రామచంద్ర, రమేష్, రవి, దనింజయ్, ఆనంద్, రాజు, పండు, శ్రీను, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



# బాధిత పక్షాలకు అండగా ఉండేందుకే "జనవాణి జనసేన భరోసా"

- వైసీపీ ప్రభుత్వం ప్రజల సమస్యలు తీర్చడంలో విఫలమైంది
- జగన్ మోహన్ రెడ్డి ప్రజా సమస్యలను గాలికి వదిలేసారు
- జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షుడు పోతిన మహేష్



**విజయవాడ, (జనస్వరం) :** బాధిత పక్షాలకు అండగా ఉండేందుకే "జనవాణి జనసేన భరోసా" అని జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షుడు పోతిన మహేష్ అన్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక్క ప్రజా సమస్య కూడా పరిష్కారానికి నోచుకోవట్లేదని, ప్రజా సమస్యలను గాలికి వదిలేసారని, కేవలం అక్రమ సంపాదన, అవినీతి మీదే దృష్టి పెట్టారని, వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ప్రజల సమస్యలు తీర్చడంలో విఫలమైందని, అందుకనే ఇంటింటికి వెళుతున్న వైఎస్ఆర్సిపి నాయకులని ప్రజలు చీదరించుకుంటున్నారని, మీలో ఒకడినని మీ సమస్యలు తీరుస్తానని చెప్పి నమ్మబలికి ఓట్లు వేయించుకొని తాడేపల్లి ప్యాలెస్కే జగన్ మోహన్ రెడ్డి గారు అంకితమైపోయారని, సీఎం బయటకు రాకపోతే ప్రజా సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో సమాధానం చెప్పాలని, సామాన్య ప్రజల సమస్యలు వినడానికి అధికార పార్టీ నాయకులకు తీరికలేదని, మూడు సంవత్స రాల నుంచి సమస్య ఏదైనా కానీ కుల మత రహిత కులమతాలకు సంబంధం లేకుండా పవన్ కళ్యాణ్ పోరాడుతున్నారని, బాధిత పక్షాలకు అండగా నేనున్నానని పవన్ కళ్యాణ్ జనవాణి జనసేన భరోసా పేరుతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, జనవాణి జనసేన పేరుతో భరోసా వేదిక ద్వారా బాధిత ప్రజలు కార్మికులు కర్షకులు ఉద్యోగస్తులు ప్రజా సంఘాలకు అండగా నిలుస్తారని ,సమస్య ఏదైనా ఎవరిదైనా పార్టీలకు అతీతంగా అండగా నిలబడి వారి సమస్యలకు పరిష్కారం కోసం పవన్ కళ్యాణ్ కృషి చేస్తారని, ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు జనవాణి జనసేన భరోసా జరుగుతుందని, విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య ఆడిటోరియంలో జరిగే ఈ కార్యక్రమానికి పేదలు వచ్చి అర్జీలు ఇవ్వవచ్చుని తెలిపారు.

## సమస్యల పరిష్కరం కోసమే "జనసేన - జనవాణి"

### ముద్దనా స్టాలిన్ శంకర్

**విజయవాడ, (జనస్వరం) :** జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జనసేన నాయకులు ముద్దనా స్టాలిన్ శంకర్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ 3వ తేదీన విజయవాడ మాకినేని బసవ పున్నయ్య ఆడిటోరియంలో జనవాణి జనసేన భరోసా కార్యక్రమం నిర్వహించనున్నారని, ఈ కార్యక్రమంలో బడుగు, బలహీన వర్గాల ప్రజలు, ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు, తమ సమస్యలను వినతిపత్రం ద్వారా, అర్జీల ద్వారా పవన్ కళ్యాణ్‌కి నేరుగా అందించాలని, పవన్ కళ్యాణ్‌కి వినతిపత్రం అందించిన 24 గంటలు లోపే పవన్ కళ్యాణ్ పరిశీలించి సంబంధిత అధికారులకు అందజేశారు. మీ సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తారని సమస్య పరిష్కారం కాకపోతే జనసేన పార్టీ మీ సమస్యలు పై పోరాడుతుందని, జగన్మోహన్ రెడ్డి వచ్చిన తరువాత పేరుకే పథకాలు పెడుతూ వివిధ కారణాలతో లబ్ధిదారులకు అందజేయడం లేదని, అలాగే గతంలో అనేక ముఖ్యమంత్రిలు ప్రజా సమస్యలు వినటానికి వేదికలు ఏర్పాటు చేసేవారు కానీ జగన్ రెడ్డి ప్రజా సమస్యలు వినకపోగా పరదాలు చాటున,



బారికేడ్లు మాటున వచ్చిపోతున్నారని, అందుకే పవన్ కళ్యాణ్ జనవాణి, జనసేన భరోసా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం విజయవాడ నగర కార్యదర్శి కొరగంజి వెంకటరమణా మాట్లాడుతూ విజయవాడలో కొండ ప్రాంతం అధికంగా ఉందని కొండ ప్రాంతంపై నివసించే వాళ్లకి ఇళ్ల పట్టాలు లేవని శతాబ్ద కాలం ఇళ్ల పట్టాల సమస్య ఉందని, ఇల్లు మరమ్మత్తులు చేయించుకోవడానికి లోను పెట్టుటకు కూడా అర్హత లేదని, సామాన్య ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఈ సమస్యను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్తే సమస్య పరిష్కారం దిశగా ఆయన అడుగులు వేస్తారని తెలిపారు ఈ సమావేశంలో విజయవాడ నగర సంయుక్త కార్యదర్శి సభింకర్ నరేష్, ఐటీ వింగ్ పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ ముంతాపురం రాజేష్ పాల్గొన్నారు.

## ప్రశ్నించినందుకు జనసేన సర్పంచ్ పై వైసీపీ నాయకులు దాడి



**ఎచ్చెర్ల, (జనస్వరం) :** ఎచ్చెర్ల నియోజకవర్గం జి.సిగడాం మండలం నిద్దాం పంచాయతీకి చెందిన ప్రభుత్వ భూమిని వైసీపీ నాయకులు జేసీబీలతో నున్నగా ఆక్రమించుకుంటే జనసేన పార్టీ తరుపున గెలిచిన ఆ పంచాయతీ సర్పంచ్ మీసాల రవికుమార్ ప్రశ్నించినందుకు సర్పంచ్ మీద కార్యకర్తల మీద వైసీపీ నాయకులు దాడి చెయ్యడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న జిల్లా జనసేన పార్టీ నాయకులు గేదెల చైతన్య, ఎచ్చెర్ల నియోజకవర్గ నాయకుడు డా, విశ్వక్షేణ్, అర్జున్ భూపతి, రాజాం నాయకులు ఎన్ని రాజు ఆ మండల పోలీసు స్టేషన్‌కి వెళ్లి ఎస్ఐతో మాట్లాడి వాళ్లపై తగిన చర్యలు తీసుకోవాలి అంటూ డిమాండ్ చేయడం జరిగింది. అలాగే అక్కడ పని చేస్తున్న జేసీబీని సిజ్ చేయాలంటూ ఎస్ఐకి ఆ పంచాయతీ సర్పంచ్ మీసాల రవికుమార్ చెప్పారు. ఎస్ఐ 1-07-2022 ఉదయం 10 గంటలకు జేసీబీని స్టేషన్‌కి తీసుకొస్తాం అని మాట ఇవ్వడం జరిగింది. జనసేన నాయకులు మాట్లాడుతూ ఉదయం 10 గంటల సమయానికి జేసీబీ స్టేషన్ కి తీసుకురాకపోతే స్టేషన్ దగ్గర ధర్నా చేస్తాము అని గట్టిగా ఎస్ఐకి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ పంచాయతీ జనసేనపార్టీ ఎంపీటీసీ అభ్యర్థి బాలి అప్పలనాయుడు, జి.సిగడాం యువ నాయకులు తాలబత్తుల పైడిరాజు, ఉదయ్, గురుప్రసాద్, రామకృష్ణ, కాకర్ల బాబాజీ అలాగే ఆ పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

### అంజుమాన్ ఇస్లామీయా అధ్యక్షుడు

## షేక్ రియాజ్‌కు చిరుసత్కారం



**విజయవాడ, (జనస్వరం) :** నగరంలో జరిగిన అంజుమాన్ ఇస్లామీనియా ఎన్నికల్లో షేక్ రియాజ్ అహ్మద్ అధ్యక్షులుగా గెలుపొందిన సందర్భంగా జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు చాంద్, బషీర్, కమర్ బాయ్, గోరు సలీం తదితరులు పాల్గొన్నారు.




జనస్వరం
అక్షరమే ఆయుధం
www.janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తపత్రిక (వార సంచిక) నందు మీ వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటన లను మన వార్తా పత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా..? మీ సమ స్యలను మా పత్రికలో విన్నవించుకోవాలని అనుకుంటున్నారా..? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ కింది వాటిని పంపించండి

వాట్సాప్ / టెలిగ్రామ్ - 9642067900

జీ మెయిల్ - janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్ సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తా ప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా, చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము..

phone pe / google pay

UPI id : janaswaram@ybl